కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : ఆదివారం, 26 మే 2024
సంపుటి: 14, సంచిక: 51, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## విజయవాడను ముంచెత్తిన వర్షం

జలమయమైన నగర రహదారులు



02

## జూన్ 12న... పాఠశాలల పునఃప్రారంభం

వచ్చే ఏడాది ఏప్రిల్23తో అకాడమీ ముగింపు



02



# చైనా కబ్జాలపై... మౌనం ఎందుకు?

### మోడీ గారు... 56 అంగుళాల ఛాతీ ఏమైంది : ఖర్గే

రోడ్లు ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది

అయినా ఆక్రమణలపై నోరు మెదపని మోడీ

కాంగ్రెస్ రాగానే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాను

హిమాచల్‌లో భారీ వరదలు వచ్చినా పైసా సాయం చేయని కేంద్రం

హిమాచల్ ఎన్నికల ప్రచారంలో ఖర్గే విమర్శలు



**సిమ్లా మే 25(నిఘా న్యూస్):** భారత్‌లోని భూభాగాలను చైనా ఆక్రమించడాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఆ దేశం మన ప్రాంతాలను ఆక్రమించినా ప్రధాని ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హిమాచల్ ప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ఖర్గే మోదీపై విమర్శలు గుప్పించారు. నాటి భారత ప్రభుత్వం పాకిస్థాన్‌తో పోరాడి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది. భారత్ భూభాగాలను చైనా ఆక్రమించింది. ఇక్కడ రోడ్లు, ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. అయినా,ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉన్నారు. ఇప్పుడు వీరి 56 అంగుళాల ఛాతీ ఎక్కడ ఉందని ఖర్గే ప్రశ్నించారు. 2023 లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వరదలు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. మోదీ సర్కార్‌పై ఖర్గే విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వరదలతో హిమాచల్ మిగతా2లో..

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

బరిలో మొత్తం 52మంది అభ్యర్థులు

12 జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాలు

ఎన్నిక కోసం భారీగా ఏర్పాట్లు

మూతపడ్డ వైన్ షాపులు





*హైదరాబాద్ మే 25(నిఘా న్యూస్):* పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న, బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. శనివారం మిగతా2లో..

## కాంబోడియాలో తెలుగు వారి తిప్పలు

సైబర్ నేరాలు చేయకపోతే చిత్రహింసలు

సైబర్ నేరస్థుల ఉచ్చు నుంచి కాపాడాలి

కేంద్రానికి చంద్రబాబు విజ్ఞప్తి



*అమరావతి మే 25(నిఘా న్యూస్):* కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడాలని టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మానవ అక్రమ రవాణాకు ఏపీ కేంద్రంగా మారడం ఆందోళనకరమని ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 150మందిని స్వదేశానికి మిగతా2లో..

## పదేళ్లలో... లక్షా 60,083 ప్రభుత్వ ఉద్యోగాలు

పూర్తిగా స్థానికులకే ఉద్యోగావకాశాలు

ఉపాధి కల్పన రంగంలో ముందున్న తెలంగాణ

మీడియా సమావేశంలో కెటిఆర్



*హైదరాబాద్ మే 25(నిఘా న్యూస్):* కేసీఆర్ హయాంలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ హయాంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగానికి కూడా కొత్తగా నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను మిగతా2లో..



## గేమింగ్ జోన్‌లో... 22 మంది సజీవదహనం

**గుజరాత్ మే 25 (నిఘా న్యూస్):** గుజరాత్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాజ్‌కోట్‌లోని గేమింగ్ జోన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 22 మంది సజీవదహనం అయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టింది. ఈ ప్రమాదంపై కేంద్రం పెద్దలు విచారం వ్యక్తం చేశారు. గేమింగ్ జోన్‌లో తక్షణమే రెస్క్యూ, రిలీఫ్ కార్యకలాపాలు నిర్వహించాలని నగర పాలక సంస్థకు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం గేమింగ్ జోన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో చిన్నారులు సహా 22 మంది మరణించారని అధికారులు తెలిపారు. ఇక మిగతా2లో..

## అజ్ఞాతం వీడని... పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు

జూన్ 6 వరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దన్న కోర్టు



*అమరావతి మే 25(నిఘా న్యూస్):* వైసీపీ నేత, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంకా అజ్ఞాతంలోనే కొనసాగుతున్నారు. ఈవీఎంల ధ్వంసం కేసులో జూన్ 6 వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించినప్పటికీ ఎమ్మెల్యే పిన్నెల్లి మాత్రం మిగతా2లో..

## డ్రగ్స్ అన్న మాట వినరావద్దు

కఠిన చర్యలు తీసుకోవాల్సిందే



02

వర్షాకాలంలో ముందస్తు చర్యలకు సిద్ధం కావాలి

కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన సిఎం రేవంత్

డిజిపి, సిఎస్‌లతో పలు అంశాలపై సమీక్ష

## ఆరవ విడతలో... 57.70 శాతం పోలింగ్

చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్



*న్యూఢిల్లీ మే 25(నిఘా న్యూస్):* లోక్‌సభ ఎన్నికల పక్రియలో భాగంగా శనివారం ఉదయం మందకొడిగా మొదలైన 6వ విడత పోలింగ్ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకూ 57.70 శాతం పోలింగ్ నమోదైనట్టు ఈసీ తెలిపింది. పశ్చిమబెంగాల్లో అత్యధికంగా 77.99 శాతం పోలింగ్ నమోదు కాగా, జమ్మూకశ్మీర్ లో అత్యల్పంగా 51.35 శాతం నమోదైంది. ఢిల్లీలో 53.73 శాతం మిగతా2లో..

## నా విజయం ఖాయమైంది

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న



నల్లగొండ మే 25 (నిఘా న్యూస్): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ లాంటి వాళ్ళు వంద మంది వచ్చినా తన గెలుపును అడ్డుకోలేరని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. ఒంటరిగానే తీన్మార్ మల్లన్న ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడాడని కాంగ్రెస్ పార్టీ తనకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందన్నారు. మే 25వ తేదీ శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లతో కాంగ్రెస్ ఎన్నికల ఆత్మీయ సమావేశం మిగతా2లో..

## చట్టసభలకు.. ద్రోహులు, బ్లాక్ మెయిలర్ల పోటీ

గెలిపిస్తే ప్రజల గొంతుకగా మారుతా

ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి



వరంగల్ మే 25(నిఘా న్యూస్): తనను గెలిపిస్తే ప్రజల సమస్యలపై పోరాడతానని నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తానని తెలిపారు. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం రాకేశ్ రెడ్డి విరీడియాతో మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు భవిష్యత్ గురించి ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలకు మంచి కోసం మేధావులు ఆలోచించి మిగతా2లో..



## కృష్ణవేణి పేరుతో... రేవ్ పార్టీకి హాజరైన హేమ

02

నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

# డ్రగ్స్ అన్న మాట వినరావద్దు

**కఠిన చర్యలు తీసుకోవాల్సిందే**

**వర్షాకాలంలో ముందస్తు చర్యలకు సిద్ధం కావాలి**

**కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన సిఎం రేవంత్**

**డిజిపి, సిఎస్‌లతో పలు అంశాలపై సమీక్ష**



**హైదరాబాద్,మే25(నిఘా న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా చేయాలని భావించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌కు సీఎం హెూదాలో తొలిసారి రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. కమాండ్ కంట్రోల్‌లో ఉండే అధికారులు విధులు, ఇతర అంశాలపై సవిరీక్షిస్తుంచినట్లు తెలుస్తోంది. నార్కోటిక్స్ బ్యూరో పనితీరుపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో డ్రగ్స్ అనే పదం వినిపించకూడదు అని ఆదేశించారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే యువతపై డ్రగ్స్, మత్తు పదార్థాలు తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. నార్కోటిక్స్ బ్యూరోకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకబడ్జెట్ కేటాయించింది. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు అరికట్టడంతో పాటు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించి చర్యలు తీసుకోవడంపై చర్చించారు. ఇటీవల బెంగళూరు శివారులో జరిగిన రేవ్ పార్టీ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. టాలీవుడ్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నేతలు ఆ పార్టీలో డ్రగ్స్ వినియోగించారని బెంగళూరు పోలీసులు ప్రకటించడంతో ఈ సవిరీక్షపై ఉత్కంఠ నెలకొంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి కమాండ్ కంట్రోల్‌కు వచ్చిన ఆయనకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సెక్యూరిటీ వింగ్, డ్రగ్స్ కంట్రోల్ వింగ్‌లను సీఎం పరిశీలించారు. అధికారుల విధుల గురించి తెలుసుకుని, వివిధ అంశాలపై సవిరీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నార్కోటిక్స్ బ్యూరోకు బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో దానిపై చర్చించారు. డ్రగ్స్ నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లోనే ఇతర విభాగాల అధికారులతోనూ సీఎం సవిరీక్ష చేపట్టారు. రాబోయే వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై చర్చించారు. పోలీస్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వాతావరణశాఖతో పాటు ఇతర విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## చైనా కబ్జాలపై... మౌనం ఎందుకు



(మొదటిపేజీ తరువాయి)

అతలా కుతలమైంది. నాడు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్ల సాయం కోరినా కేంద్రం స్పందించక పోవడం బాధాకరం. రాజ్యాంగం, దేశ ప్రజలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తాం అని హామీ ఇచ్చారు.

## విజయవాడను ముంచెత్తిన వర్షం




**విజయవాడ,మే 25(నిఘా న్యూస్):** విజయవాడలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయమై.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బెంజి సర్కిల్, మొఘల్రాజపురం, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది.

మరోవైపు అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి చెరువు అలుగు పారుతోంది. విడపనకల్లు మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలాయి. దీంతో 19 గ్రామాలకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెంచులపాడుపొలికి, పాల్తూరు గోవిందవాడ గ్రామాల మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా పలుచోట్ల శుక్రవారం భారీ వర్షం పడింది. ఈదురు గాలులతో పాటు కుండపోతగా వాన కురిసింది. కాకినాడ నగరంలో ఏకధాటిగా మూడు గంటలపాటు వర్షం కుంభవృష్టిగా కురిసింది. దీంతో ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకు ఏకంగా 10.3 సెంటీవీరీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఈనేపథ్యంలో ఈనెల 27వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకువెళ్లొద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. శనివారం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అనకాపల్లి జిల్లాల్లోని 35 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశముందని చెప్పారు.

## గేమింగ్ జోన్ లో... 22 మంది సజీవదహనం



(మొదటిపేజీ తరువాయి)

మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. గేమింగ్ జోన్‌లోని తాత్కాలిక నిర్మాణంలో ఈ ప్రమాదం సంభవించింది. వేసవి సెలవులు కావడంతో పెద్ద సంఖ్యలో చిన్నారులు తరలివచ్చారు. గేమింగ్ జోన్ యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక అగ్నిప్రమాదానికి సంబంధించిన భయంకరమైన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మొత్తం 60 గేమింగ్ జోన్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకు 20 మందిని రక్షించారు. మంటలకు కారణాలేంటో ఇంకా తెలియలేదు. గేమింగ్ జోన్ పూర్తిగా చెక్‌తో నిర్మించడం వల్ల ప్రమాదం తీవ్రంగా జరిగింది. ఇక బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ వారి ఆచూకీ కోసం తెలియక హడలిపోతున్నారు. ఫోన్లు చేసుకుంటూ సమాచారాలు తెలుసుకుంటున్నారు. సంఘటనాస్థలికి పోలీసులు, అధికారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించింది.

## ఆరవ విడతలో... 57.70 శాతం పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)



బీహార్‌లో 52.24, జార్ఖండ్‌లో 61.41, ఉత్తరప్రదేశ్‌లో 52.02, ఒడిశాలో 59.60, హర్యానాలో 55.93 శాతం పోలింగ్ నమోదైనట్టు ఈసీ డాటా తెలిపింది. ఢిల్లీలోని మొత్తం 7 లోక్‌సభ నియోజకవర్గాలు, హర్యానాలోని 10, బీహార్‌లో 8, పశ్చిమబెంగాల్‌లో 8, ఒడిశాలో 6, జారా[illegible]ండ్‌లో 4, ఉత్తరప్రదేశ్‌లోని 14 లోక్‌సభ స్థానాలకు శనివారం పోలింగ్ జరిగింది. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌రాజౌరిలోనూ పోలింగ్ ముగిసింది. ఆరో విడత పోలింగ్ ముగియడంతో ఇంకా మిగిలిన 57 లోక్‌సభ స్థానాలకు ఏడో విడత ఎన్నికల్లో భాగంగా జూన్ 1న పోలింగ్ జరుగుతుంది. దీంతో ఎన్నికలు పూర్తవుతాయి. జూన్ 4న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## నా విజయం ఖాయమైంది

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న , జిల్లా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి భారీగా తరలి వచ్చిన ఓటర్లు. తీన్మార్ మల్లన్నకు ఉద్యోగ,నిరుద్యోగ సంఘాలు మద్దతు పలికారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమన్నారు. రెండవ స్థానంలో బీజేపీ, బీఆర్ఎస్ ఉండేందుకు ఒకరికొకరు పోటీ పడుతున్నారని చెప్పారు. గత పది సంవత్సరాల్లో ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు తనపై పెట్టని కేసులు లేవన్నారు. ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడానని చెప్పారు. ఇప్పుడు కొంతమంది తన ఓటమి కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలిస్తే మళ్లీ ప్రజల పక్షాన పోరాడుతాడని మా బండారాలు బయటపడతాయని కోపంతో కొంతమంది వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం,ఎమ్మెల్యేలు, ప్రతిపక్షంలో ఉన్న చాలా మంది తీన్మార్ మల్లన్న ప్రజల మనిషి గెలవాలని కోరుకుంటున్నారని అన్నారు. అందరికంటే ముందుగా గ్రాడ్యుయేట్స్ ఓటర్ల దీవెనలు తనపై ఉన్నాయన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో చేరానని, మళ్ళీ సొంత పార్టీలోకి వచ్చానని,దీన్ని కూడా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. తీన్మార్ మల్లన్న పై ఎలాంటి ఆరోపణలు చేయాలో తెలియక దిగజారి వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నారని మండిపడ్డారు. తన జీవితం మొత్తం ప్రజాసేవ కోసమే అంకితమని ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగినా తీన్మార్ మల్లన్న కొట్లాడుతూనే ఉంటాడని అన్నారు.

## జూన్ 12న... పాఠశాలల పునఃప్రారంభం

**వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో అకాడమీ ముగింపు**



**హైదరాబాద్ మే 25(నిఘా న్యూస్):** తెలంగాణలో 202425 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు విడుదల చేశారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది 23 ఏప్రిల్ వరకు కొనసాగ నున్నాయి. తెలంగాణలోని పాఠశాలలకు సంబంధించిన 202425 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వంవిడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. 2025 ఫిబ్రవరి 28 లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చిలో ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు, అప్పర్ ప్రైమరీకి ఉదయం 9 నుంచి 4.15 వరకు తరగతులు జరగనున్నాయి. జంటనగరాల్లో ఉదయం 8.45 నుండి సాయంత్రం 4 వరకు హై స్కూల్స్ నడవనున్నాయి. ప్రతీ రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండనున్నాయి. 45 నిమిషాల పాటు లంచ్ బ్రేక్ ఉండనుంది. ప్రతి అరు నెలలకు విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలల్లో 90 శాతం విద్యార్థుల అటెండెన్స్ నమోదు అయ్యేలా చూడాలంది విద్యాశాఖ. విద్యార్థులు పాఠశాలలకు రెగ్యులర్ గా వచ్చేలా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ శ్రద్ధ వహించాలని ఆదేశించింది.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)




సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసింది. 27వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. మొత్తం 4,61,806 మంది పట్టభద్ర ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 287007 మంది, మహిళలు 174794 మంది కాగా ఇతరులు ఐదుగురు ఉన్నారు. మూడు పార్టీలు ఈ స్థానంలో పాగా వేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. వరంగల్‌నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను గెలవడం కాంగ్రెస్‌కు ఎంత ఆవశ్యకమో.. బీఆర్ఎస్‌కు కూడా అంతే అవసరం. అసలు ఈ ఎన్నిక పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో వచ్చింది కాబట్టి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు గట్టిగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీజేపీ తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ఏకంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలనే నినాదాన్ని రెండు పార్టీలు అందుకున్నాయి. కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడిగా నిరుద్యోగులకు సుపరిచితుడైన పాలకూరి అశోక్ కుమార్, ఇటీవలే కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ కు గురైన బక్క జడ్సన్ ప్రచారం చేశారు. మొత్తానికి ఎవరి వ్యూహాలు వాళ్లకున్నాయి. పెద్దల సభలో పై చేయి సాధించాలని మూడు పార్టీలు పంతం విరీదున్నాయి. మరి పట్టభద్రుల తీర్పు ఎటు అన్నది చర్చగా మారింది. ఇకపోతే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా 48 గంటలపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. పోలింగ్ జరగనున్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో బంద్ కానున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మే 27 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ మూసివేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగని ప్రాంతంలో మాత్రం మద్యం దుకాణాలు తీసి ఉంటాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.కాగా మే 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మరోవైపు జూన్ 4వ తేదీన కూడా తెలంగాణలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మే 27వ తేదీ మంగళవారం రోజున జరిగే పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4గంటల వరకు కొనసాగనుంది. పోలింగ్ రోజు ఉదయం6 నుండి సాయంత్రం 8 వరకు144 సెక్షన్ అమలు ఉంటుంది. ఇక మూడు జిల్లాల్లో మొత్తం 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు ఎన్నికల అధికారులు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలల్లో మొత్తం 4 లక్షల 61 వేల 806 గ్రాడ్యుయేట్లు ఓటు వేయనున్నారు. అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఇక, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షా 23వేల 985 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు.

## అజ్ఞాతం వీడని... పిన్నెల్లిపై హత్యా యత్నం కేసు

(మొదటిపేజీ తరువాయి)




ఇంకా బయటకు రాలేదు. ఓవైపు రామకృష్ణారెడ్డి తప్పించుకు తిరుగుతుంటే, మరోవైపు ఆయన అరాచకాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. తాజాగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై రెంటచింతల పోలీస్‌స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. ముందే విషయం తెలుసుకున్న పిన్నెల్లి అజ్ఞాతంలోనే ఉండిపోయారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఓవైపు తాను పారిపోలేదంటూ ప్రగల్భాలు పలికిన పిన్నెల్లి ప్రస్తుతం ఎక్కడ దాక్కున్నారనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చినా పిన్నెల్లి బయటకు రాకపోవడంపై ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికల సమయంలో అతడి అరాచకాలు బయటకు వస్తుండటంతోనే భయపడి ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీసీ 307 కింద పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు నమోదుకావడంతో.. ఈకేసులు అరెస్ట్ అయ్యే అవకాశం ఉందన్న అనుమానంతోనే ఆయన బయటకు రాకపోయిఉండొచ్చనే చర్చ నడుస్తోంది. పాల్వాయి గేట్ గ్రామంలోని పోలింగ్ బూత్‌లో టీడీపీ ఏజెంట్‌గా ఉన్న నంబూరు శేషగిరిరావుపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు దాడిచేసిన ఘటనపై రెంటచింతట పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేశారు. పిన్నెల్లి ప్రోద్బలంతోనే తనపై చంపేందుకు ప్రయత్నించారని శేషగిరిరావు పోలీసులకు 161 స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో కోర్టులో మెమ్మో ల్ చేసి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముందస్తు బెయిల్ ఇస్తూ హైకోర్టు పలు ఆంక్షలు విధించింది. మాచర్ల వెళ్లొద్దని, నరసరావుపేటలోనే ఉండాలని ఆదేశించింది. కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అజ్ఞాతంలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం వరకు నరసరావుపేటలో ఆయన కనిపించలేదు. హత్యాయత్నం కేసు పెడుతున్నారని ముందే తెలుసుకుని పరారయ్యారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. మరోవైపు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దేశంలోనే ఉన్నారా విదేశాలకు వెళ్లిపోయారా అని పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

## కృష్ణవేణి పేరుతో... రేవ్ పార్టీకి హాజరైన హేమ



**బెంగళూరు మే 25(నిఘా న్యూస్):** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఘటనపై మొత్తం 8 మందికి ఒకేసారి సీసీబీ పోలీసులు నోటీసులు జారీచేయడం జరిగింది. ఇందులో టాలీవుడ్ నటి హేమ కూడా ఉన్నారు. రక్త నమూనాలలో డ్రగ్స్ తీసుకున్నారని తేలిన వారికి సీసీబీ నోటీసులు జారీచేసింది. సోమవారం ఉదయం 10 గంటలకు బెంగళూరు పోలీసుల ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో సీసీబీ స్పష్టంగా పేర్కొన్నది. కాగా రేవ్ పార్టీలో పట్టుబడిన 101 మంది బ్లడ్ శాంపిల్స్ పరీక్షలు చేయగా 86 మందికి రక్త నమూనాలలో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. ఇందులో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. పార్టీలో ఉన్న 30 మందిలో 27 మంది మహిళలు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడం గమనార్హం. డ్రగ్స్ తీసుకున్న వారందరికీ సీసీబీ పోలీసులు నోటీసులు పంపుతున్నారు. పాజిటివ్ వచ్చిన వారందరికీ విడతల వారీగా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. తొలి విడతలో 8 మందికి బెంగళూరు సీసీబీ నోటీసులు జారీ చేసింది.రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. పాజిటివ్ వచ్చిన వారిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అబ్బే తాను రేవ్ పార్టీలోకి పోలేదని హైదరాబాద్ ఫామ్‌హౌస్‌లోని ఓ వీడియో.. ఆ మరుసటి రోజు పచ్చడి చేస్తున్నట్లు మరో వీడియో రిలీజ్ చేసింది హేమ. హేమ ఫొటోను బెంగళూరు పోలీసులు రిలీజ్ చేయడం సీన్ మొత్తం రివర్సయ్యింది. కృష్ణవేణి పేరుతో నటి హేమ పార్టీకి హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది. అయితే హేమను బాధితురాలిగా పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## చట్టసభలకు.. ద్రోహులు, బ్లాక్ మెయిలర్ల పోటీ

(మొదటిపేజీ తరువాయి)



ఓటు వేయాలన్నారు. దేశంలో చట్టసభలకు గొప్ప గొప్ప మేధావులు వెళ్లారని, ఇప్పుడు ద్రోహులు, బ్లాక్ మెయిలర్లు పోటీ చేస్తున్నారని రాకేశ్ రెడ్డి అన్నారు. ఉద్యోగులు ఎలాంటి బెదిరింపులు లేకుండా పని చేయాలని, ప్రశాంతంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని దీనికి కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని కోరారు. ప్రజల తరఫున ప్రశ్నించే వారెవరు? ప్రభుత్వానికి తొత్తులుగా మారెవారెవరు అనేది గ్రహించాలని సూచించారు. తాను రైతు బిడ్డనని, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడలిస్టునని చెప్పారు. అమెరికాలో ఏడేండ్లు ఉద్యోగం చేశానని, పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు సేవ చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అధికారం కోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఒక ఆశయంతో వచ్చినట్లు చెప్పారు. బీజేపీలో ఉన్న కార్యకర్తలు కూడా తనతో పని చేశారని అన్నారు. తాను ఏ పార్టీలో పనిచేసినా ప్రజల పక్షాన ప్రజాసమస్యల కోసం పోరాడుతానని చెప్పారు. సమాజ భవిష్యత్ కోసం ఏ నాయకుడిని ఎన్నుకోవాలనేది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని కోరారు.

## కాంబోడియాలో తెలుగు వారి తిప్పలు



(మొదటిపేజీ తరువాయి)

తీసుకొచ్చేలా సహాయపడాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల పేరుతో రాష్ట్ర యువతను అక్రమంగా కాంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి నెట్టారన్నారు. యువతను నాశనం చేస్తున్న నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యువత ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాకపోవడంతో నిరాశలో కూరుకుపోతున్నారు. ఇదే అదునుగా మంచి జీతం, విదేశాల్లో ఉద్యోగాలంటూ కొంతమంది మోసాలకు పాల్పడుతున్నారు. ఇదే తరహాలో కాంబోడియా సైబర్ నేరగాళ్ల వలకు దేశ యువత చిక్కారు. సుమారు 5వేల మంది యువత వారి చేతిలో చిక్కినట్లు తెలుస్తోంది. అందులో 150మంది తెలుగు యువత ఉన్నారు. నిరుద్యోగులను కాంబోడియా తీసుకువెళ్లిన ఏజెంట్లు వారిని సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. వారిని బందీలుగా చేసుకుని చిత్రహింసలకు గురిచేస్తూ వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారు. నేరాలకు పాల్పడకపోతే ఆహారం, మంచి నీళ్లు ఇవ్వకుండా చీకటి గదిలో బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. త్వరితగతిన చర్యలు చేపట్టి బాధితులను త్వరగా స్వదేశానికి తరలించాలని ఎక్స్ వేదికగా చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

## బిఆర్ఎస్ భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**ఉప్పల్, మే 25 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కిమిడి కుమార స్వామి కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. అతనికి బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ వుండడంతో రెండు లక్షల చెక్కు రావడం జరిగింది. ఈ చెక్కును శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా వుంటుందని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ బిఆర్ఎస్ అని ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన తను ముందు వుంటానని ఆయన తెలిపారు.

## పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

### ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, మే 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ లక్ష్మీనగర్ సంబంధించిన ఎ.కృష్ణ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకుడు ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాకారం లక్ష్మణ్ తెలియజేయ డంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా లక్షా 65 వేలు మంజూరు చేయించి, శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాల వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు తన వద్దకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి స్వయంగా తానే మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పేదలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఎల్ఓసి తొందరగా అందే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి కుటుంబం వారు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆంజనేయ స్వాముల బైక్ ర్యాలీ

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కార్పొరేటర్లు



**రామంతపూర్, మే 25 (నిఘా న్యూస్):** పాండురంగ స్వామి టెంపుల్ చిన్న చెరువు రామంతపూర్ నుండి ఆంజనేయ స్వాముల బైక్ ర్యాలీ వివిధ దేవాలయాలను దర్శించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి శ్రీ ఆంజనేయ సేవా ట్రస్టు సభ్యులు మంచాల వీర ప్రకాష్, రాగి వెంకటరెడ్డి, దంతూరి భాస్కర్, తీగల మహేష్ గౌడ్, రవీందర్ గౌడ్, ముత్యాల లక్ష్మణ్, ధరణి నరేష్, నేల మల్లేష్ గౌడ్, నరేష్ గౌడ్, మోర్ల సతీష్, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ చారి, వెంకటేష్ చారి, ఆంజనేయులు చారి ఇతరులు పాల్గొన్నారు.

## సాక్షర భారత్ కోఆర్డినేటర్ ఆత్మహత్య



**వలిగొండ, మే 25 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బుగ్గ బీరప్ప (45) ఇతను గతంలో 2010 నుండి 2018 వరకు సాక్షర భారత్ ప్రోగ్రాంలో ఉద్యోగిగా పనిచేశాడు. ఇతను వికలాంగుడు సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్ల మండల అధ్యక్షుడు. 2018 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా ఉద్యోగం నుండి తొలగించారు. పైగా వికలాంగుడు కాబట్టి వేరే పని చేయలేని పరిస్థితిలో కుటుంబ పోషణ కోసం ఒక చిన్న కిరాణం షాపు పెట్టుకున్నాడు ఆ కిరాణం షాపు నడవక అప్పులు చేశాడు. ఒకవైపు అప్పులుఎక్కువ అయినాయి. ఒకవైపు ఉద్యోగం వస్తదని ఆశతో ఉండే వాడు కాని ఈ ప్రభుత్వంలో ఉద్యోగం రాదేమో అని నిరాశ చెందాడు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ నిరాశతో మనసు కలత చెంది నిన్న పురుగుల మందు తాగడంతో హుటా హుటిన గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. కావున ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వానికి సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్స్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ కొమిరే బాలేశ్వర్ సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లు మల్లం ధనమ్మ రొయ్యల రజిత మస్కు నరసింహ నీలం నరేందర్ బందెల రాజు గంగాధర్ రామ్మూర్తి సుజాత అనిత బాల నరసింహ సునీత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి





- నఖిలీలు దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి, మే 25 (నిఘా న్యూస్):** నాణ్యత లేని నాసి రకం విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తే నిత్యావసర వస్తువుల చట్టం 1955, వ్యవసాయ సాంకేతిక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల డీలర్లు, వ్యవసాయ అధికారులకు వానాకాలం -2024 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. రైతులు కష్టపడి లాభదాయక వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తారని, వారికి వ్యవసాయ అధికారులు కావచ్చు, డీలర్లు కావచ్చు సరైన సలహాలు సూచనలు ఇచ్చి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సేంద్రియ ఎరువులు అయిన మొలాసిస్ ఆధారిత ఎరువులు, పచ్చిరొట్ట, చెరువు మట్టి వంటి ఎరువులు అధికంగా వాడి భూసారం పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలు పరిశీలించి ఎలాంటి పంట వేయాలి, పాటించాల్సిన పద్ధతులు రైతుకు వివరించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రతి రైతుతో ఒక అనుబంధాన్ని ఏర్పరుచుకొని గత సంవత్సరం సాగు చేసిన పంట, వాటి దిగుబడి, పొలం తీరును తెలుసుకొని లాభసాటి పంట దిగుబడి వచ్చే విధంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. డీలర్లకు ప్రభుత్వం తరపున ఖచ్చితంగా ప్రోత్సాహం ఉంటుందని, నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను ఖచ్చితంగా ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాల్సి ఉంటుందన్నారు. ప్రతి డీలర్ షాప్ లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, రైతులకు ఎరువుల సరఫరా రిజిస్టర్ లు విధిగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ప్రతి డీలర్ షాప్ ను సందర్శించి రిజిస్టర్ లు పరిశీలించి రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దళారులు రైతుల వద్దకు వచ్చి తక్కువ ధరకు మేలు రకం విత్తనాలు ఇస్తామని ప్రచారం చేస్తుంటారని, ఇలాంటి వారిని రైతులు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వ్యవసాయ ఎడిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్స్ ఫర్డ్ లో 'సమ్మర్ క్యాంప్

### విద్యార్థులను ప్రశంసించిన స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన



**హైదరాబాద్, మే 25 (నిఘా న్యూస్):** ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ నిర్వహించిన నెల రోజుల ఐదు వారాల వేసవి శిబిరం క్రియేటివ్ చైల్డ్ సెంటర్ శనివారం ముగిసింది. గ్రేడ్ నర్సరీ నుండి 6వ తరగతి విద్యార్థులు ఆర్ట్స్, క్రాఫ్ట్స్, యోగాతో సహా అనేక కార్యకలాపాలను నేర్చుకున్నారు. జిమ్నాస్టిక్స్, డ్యాన్స్, సంగీతం, జుంబా ఫిట్‌నెస్, అవుట్‌డోర్, ఇండోర్ గేమ్‌లు పిల్లలు ఉత్సాహంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తమ పిల్లల సహజసిద్ధమైన ప్రతిభను చాటేందుకు ఈ ప్రయత్నాలు చేస్తున్నామని స్కూల్ డైరెక్టర్, వైస్ చైర్‌పర్సన్ మణికొండ ప్రార్థన పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తిని, వారి నైపుణ్యాలను గుర్తించాలన్నారు. తద్వారా వారు లక్ష్యాన్ని సాధించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. నేర్చుకుని తమ పనితీరును మెరుగు పరచుకోవడంలో నిబద్ధత, అంకితభావం ప్రదర్శించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. కళలు, చేతి పనులు, కుండల పనితనం ప్రదర్శన యోగా, జిమ్నాస్టిక్స్, డ్యాన్స్, పాటల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయని వారిని ప్రశంసించారు. ప్రకృతిలో గడపటం, స్నేహితులను కలవడం, యోగాభ్యాసం చేయడం, వారి ఫిట్‌నెస్‌పై పనిచేయడం, పైగా అందులో భాగమవ్వడంపై విద్యార్థులందరూ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిబిరంలో స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, ఎస్ఎస్సి ప్రిన్సిపాల్ ఫమీద, సీబీఎస్ఇ ప్రిన్సిపాల్ రేఖా రావు, ఎర్లీ ఇయర్ ప్రోగ్రాం ప్రిన్సిపాల్ ఫాతిమా కాజిమ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలి



**పహాడీషరీఫ్, మే 25 (నిఘా న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలని జల్పల్లి మునిసిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. శనివారం ఎర్రగుంట లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం ఆరు నెలల్లోనే బట్టబయలైందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నిరుద్యోగ భృతి గురించి అడిగితే హామీనే ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ బుకాయిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీళ్లు, కరెంటు మాయమయ్యాయని కెసిఆర్ కిట్లు బంద్ అయ్యాయన్నారు. ఇంకెన్ని రోజులు కేసిఆర్ ను తిట్టుకుంటూ కాంగ్రెస్ నేతలు బతుకుతారని మండిపడ్డారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓడిస్తేనే కాంగ్రెస్ కు కనువిప్పు కలుగుతుందని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే కాంగ్రెస్ అబద్దాలను ఆమోదించినట్లు అవుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేయిస్తుందన్నారు. కొల్లాపూర్ లో బీఆర్ఎస్ నాయకుడి హత్య వీరి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ పోరాటంలో సీమాంధ్ర నాయకులు అధికారుల మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించామన్న సంగతి గుర్తు చేశారు. మా సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు కాంగ్రెస్ పార్టీ తమ వైఖరి మార్చుకోకుంటే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు.

# రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమ్మేళనం



### డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్

**హన్మకొండ, మే 25 (నిఘా న్యూస్):** ఈనెల హైదరాబాద్ ఎస్వికేలో దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేసి అంబేద్కర్ అడుగుజాడల్లో,ఆయన సిద్దాంత పునాదిపై ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ఉద్యమించాలని డిబిఎఫ్ రెండు తెలుగు రాష్ట్రాలలో సమాజంలో వివక్షతకు గురవుతున్న దళిత,పీడిత, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ వారి తరపున ప్రశ్నించే ప్రజా గొంతుకగా దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) నిలుస్తుందని,ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలందించే సంక్షేమ ఫలాలు కింది స్థాయి కులాలకు అందే విధంగా ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తుందని, దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్ లో హైదరాబాద్‌లో ఈ నెల 30న జరిగే డిబిఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిదులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు టి.గోపాల్ రావ్, అకునూరి మురళి,హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, డిబిఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొరివి వినయ కుమార్, డాక్టర్ యంఎఫ్ గోపీనాథ్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం బాగ్యరావు,జాతీయ కార్యదర్శి పి.శంకర్,వివిధ సామాజిక ప్రజా సంఘాల బాధ్యులు హాజరవుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిబీఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకుంటున్నదని, ఈ మహాసభలకు జిల్లా నుండి అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే జెఎసి చైర్మన్ కొండ్ర నర్సింగరావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవి ప్రసాద్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావ్,కెవిపియస్ జిల్లా ఉపాధ్యాక్షులు దూడపాక రాజేందర్, రవి,గౌసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చుంచు మల్లయ్య, విద్యుత్ ఎంప్లాయిస్, ఎస్సీ ఎస్టీ,ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు డియస్ ప్రభాకర్, బిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐతం నగేష్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర నాయకులు కేడల ప్రసాద్, వింశి, కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు..



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ను మనోహరాబాద్ మండల పరిధిలోని కాల్లకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ శనివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

-మనోహరాబాద్, మే 25 (నిఘా న్యూస్):

## లాభసాటి పంటలపై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ విస్తరణ అధికారి



**తూప్రాన్, మే 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటరత్న పూర్, ఇస్లాంపూర్ గ్రామాలలో రైతులకు వ్యవసాయం చేసే విధానంపై అవగాహణ సదస్సును గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేశారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన పద్ధతులను వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా వదులుగా ఉన్న సంచులలో వ్యవసాయ విత్తనాలను కొనుగోలు చేయవద్దని, విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి తప్పనిసరి రశీదు పొందాలని, విత్తనాలకు సంబంధించిన బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద పంట విత్తనాలు కొనుగోలు చేయాలని సదస్సులో రైతులకు సూచించారు. ఈ సదస్సులో ఏ ఓ. గంగుమల్లు, ఏ ఈ సింధు, గ్రామ రైతులు పాల్గొని విజయ వంతం చేశారు.

## ఉప్పల్ సిపిఎం కార్యదర్శిగా వెంకన్న



**ఉప్పల్, మే 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శిగా జే వెంకన్న ఎన్నికయ్యారు. శనివారం ఉప్పల్ సిపిఎం కార్యాలయంలో నందు సర్కిల్ కమిటీ సమావేశం లో ఎన్నుకోవడం జరిగిందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి. నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం కార్యదర్శి వర్గ సభ్యులు జే చంద్రశేఖర్ ఎం వినోద లు తెలియజేశారు. ఈ సమావేశంలో సర్కిల్ కమిటీ సభ్యులు ఏం అశోక్ రెడ్డి, ఎండి గౌస్, భీష్మాచారి, జై. లలిత, పద్మ, ఎం. కిరణ్, శేషు, వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శిగా ఎన్నికైన వెంకన్న మాట్లాడుతూ పార్టీ చేపట్టే పోరాటాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని, పార్టీ నియమ నిబంధన ప్రకారం పని చేస్తానని వెల్లడించారు. పార్టీ ప్రతిష్ట కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన వెల్లడించారు.


## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు




**ఉప్పల్, మే 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం నృత్య ఆశ్రిత కూచిపూడి డాన్స్ అకాడమీ గురువర్యులు ఆశ్రిత కిశోరె శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, తక్కువేమి మనకు, జయదేవ అష్టపది, కృష్ణం కలయసఖి, నృసింహ కవచం, శివ లీలలు మొదలైన అంశాలను శాన్వి రెడ్డి, నిధి, హంసిక, అద్వితీ, శ్రీకరీ, సాహితి, సమృద్ధి, ఈషా, సమన్వి, స్ఫూర్తి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టండి

### రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు



**అంబర్ పేట్, మే 25 (నిఘా న్యూస్):** ఖమ్మం, నల్గొండ వరంగల్ జిల్లాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను జర్నలిస్టుగా ఆయన ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచారని ఆయన గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు ఈనెల 27న జరిగే ఉప ఎన్నికల్లో ఖమ్మం, నల్గొండ,వరంగల్ జిల్లాలకు చెందిన 4లక్షల 62 వేల 806 మంది పట్టభద్రుల ఓటర్లు మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి తీన్మార్ మల్లన్న విజయానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## చర్లపల్లి కమాన్ నిర్మాణానికి ఎమ్మెల్యే చేయూత



**చర్లపల్లి, మే 25 (నిఘా న్యూస్):** చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లి లో గ్రామస్థుల కోరిక మేరకు కమాన్ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. పారిశ్రామిక వాడ కావడంతో అనునిత్యం రద్దీతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, కార్మికులు నిత్యం జన సంచారం ఉండే ప్రాంతం పెద్ద చర్లపల్లిలో ప్రమాదాలు సంబంధించిన గ్రామస్తులందరూ కమాన్ కావాలని అడగడంతో వారి కోరిక మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి చేయూత అందించారు. అడిగిన వెంటనే కాదనకుండా కమాన్ ఏర్పాటుకు సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.రి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో.. ఆస్తులు కోల్పోయిన వారికి సమాన పరిహారం ఇవ్వాలి

### ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన భూ యజమానులు



**ఉప్పల్, మే 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ మెయిన్ రోడ్‌లో అభివృద్ధి, విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన భూ యజమానులకు అందరికీ కూడా సమానపరిహారం ఇవ్వాలని పలువురు భూ యజమానులు కోరారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు భూ యజమానులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి సిపిఆర్ఐ నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఉప్పల్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టారన్నారు. రోడ్డు విస్తరణలో భూములు, భవనాలు కోల్పోయిన యజమానులకు జిహెచ్ఎంసినే పరిహారాన్ని చెల్లించినట్టుగా గుర్తు చేశారు. కానీ పరిహార చెల్లింపులో జిహెచ్ఎంసి భిన్న వైఖరిని ప్రదర్శించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిహెచ్ఎంసి పరిహార చెల్లింపులో మూడు విధానాలను అవలంబించి నిజమైన భూ యజమానులకు తీవ్రమైన నష్టాన్ని చేసిందన్నారు. పరిహారం చెల్లింపులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములను ఇచ్చినవారికి తక్కువ పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని భూ యజమానులు కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ పూజల ప్రభాకర్ తిక్క ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా సాయి ముదిరాజ్

### నియామక పత్రాన్ని అందించిన జిల్లా అధ్యక్షులు



**తూప్రాన్, మే 25 (నిఘా న్యూస్):** మెదక్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన యువమోర్చా సమావేశంలో శనివారం మెదక్ జిల్లా బిజేవైఎం అధ్యక్షుడు సతీష్ పటేల్, తూప్రాన్ మున్సిపాల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ఆద్వర్యంలో తూప్రాన్ మున్సిపల్ కి చెందిన మన్నె సాయి ముదిరాజ్ ను బీజేవైఎం భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సాయి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీజేవైఎం జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్, మండల్ ప్రధాన కార్యదర్శి సాయి, తూప్రాన్ సోషల్ మీడియా కన్వీనర్ వినయరాజ్, వి. చంద్రశేఖర్, పి.వంశీ లు పాల్గొన్నారు.

## దామరగిద్దలో కలెక్టర్ పర్యటన



**నారాయణపేట, మే 25 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ హర్ష శనివారం జిల్లాలోని దామరగిద్ద మండలంలో పర్యటించారు. మండలంలోని ఉడ్మల్ గిద్ద, కాన్ కుర్తి బాలికల ప్రాథమిక పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, లోకుర్తి, ఆశన్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అయ్యవారిపల్లి పాఠశాలతో పాటు దామరగిద్ద మండల కేంద్రంలోని సి పి ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నెలాఖరులోపు పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ దామరగిద్ద మండల మహిళ సమాఖ్య భవనంలో స్కూల్ యూనిఫాం ల స్టిచ్చింగ్ ను పరిశీలించారు. యూనిఫాంలను వీలైనంత తొందరగా కుట్టాలని మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద ఎంపీడీవో, పీఆర్ ఏ ఈ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సురభిమాత కామధేను ఆలయంలో పూజలు

### ఏడాదికి సరిపడా పశుగ్రాసాన్ని సమకూర్చిన ఎమ్మెల్యే శంకర్




**షాద్ నగర్, మే 25 (నిఘా న్యూస్):** భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారుని గోవు పవిత్రతకు శుభానికి చిహ్నం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రాంనగర్ కాలనీలో వెలసిన గోమాత ఆలయం సురభిమాత కామధెను ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురభి మాత నిలయ నిర్వహకులు పూజారి సత్యం నరసింహయ్య నాగ సుదర్శనమ్మ అరవింద దేవి, నాగరాజు తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించిన గోమాత పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణకుంభంతో ఎమ్మెల్యే శంకర్ కు నిర్వహకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గోవు పాలు, మూత్రము, పేడ ఎంతో పవిత్రమైనది. ఆవును దర్శించి రోజులోని పనులు ప్రారంభించదం ఎంతో శుభ శకునంగా భావించబడిందని అన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. ప్రాచీన పవిత్ర భారతీయ సంస్కృతీ సంపదలకు ప్రతీక గోమాత అని భారతీయులకు అనాది నుంచీ ఆరాధ్య దేవత అన్నారు. మానవ జాతికి ఆవుకన్న మిన్నగా ఉపకారం చేసే జంతువు మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో చెంది తిరుపతి రెడ్డి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, గుగ్గిల రవి కుమార్, లింగారెడ్డి గూడ అశోక్ మాణిక్యం, శేఖర్ గౌడ్, మాంతి నందిగామ శేఖర్ సున్నపు రాజు కుమార్, దేవగిరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకుని మోసం చేసిన రాము

- పెద్దల సమక్షంలో ఒప్పందాన్ని నీరుగార్చిన వైనం
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు
- డిబీఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



**వరంగల్/కమలా పూర్, మే 25 (నిఘా న్యూస్):** నిరుపేద ఎస్టి లంబాడి సామాజిక వర్గానికి చెందిన వికలాంగ మహిళ భూక్య సరితను మొదటి వివాహం చేసుకొని తనతో కూతురిని కనీ ఆమెకు తెలియకుండా రెండో పెళ్లి చేసుకొని మోసం చేసి తప్పించుకుంటున్న పూలాంటి రాముపై చర్య తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్(డిబీఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట బాధిత మహిళా కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. అంనతరం ఆయన మాట్లాడుతూ కమలాపూర్ గ్రామ పంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న కమలాపూర్ వాసి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పులాంటి రాము హనుమకొండ బాలసముద్రంలో నివాసముంటున్న భూక్య సరితను మాయ మాటలు చెప్పి లోబర్చుకొని మొదటి వివాహం చేసుకొని ఆమెతో కూతురిని కూడా కన్నాడని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యుల ఒత్తిడితో పులాంటి రాము బాధితురాలికి తెలియకుండా రెండవ వివాహం చేసుకొని మోసం చేసి తప్పించుకుంటున్నాడని, దీనిపై గతంలో బాధితురాలు హనుమకొండలోని మహిళా పిఎస్ లో ఫిర్యాదు చేయగా బాధితురాలికి మూడు లక్షల అరవై వేల రూపాయలతో పాటు 60 గజాల ఇంటి స్థలాన్ని, పోషణ ఖర్చుల నిమిత్తం నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని పెద్దమనుషుల సమక్షంలో రాము కుటుంబ సభ్యులు ఒప్పందం కుదుర్చుకున్నారని అన్నారు. అయినప్పటికీ కూడా బాధిత మహిళ భూక్య సరితకు చిల్లి గవ్వ కూడా ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నారని ఈ విషయమై గత పది రోజుల క్రితం సంబంధిత కమలాపూర్ పిఎస్ లో బాధిత మహిళా ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైన పోలీస్ ఉన్నతాధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతోపాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, పిడి యాక్ట్ నమోదు చేయాలని లేనిపక్షంలో బాధితురాలికి మద్దతుగా న్యాయం జరిగే వరకు గ్రామపంచాయతి, పోలీస్ స్టేషన్, నిందితుడి ఇంటి ముందు ధర్నా చేస్తామని,డిబీఎఫ్ తో సహా ఇతర సామాజిక, దళిత,గిరిజన, ఆదివాసి,ప్రజా సంఘాల మద్దతు కూడ కట్టుకొని న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ



- విత్తనాల ఎంపికే కీలకం
- నఖిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- లైసెన్స్ డ్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనండి

**గంభీరావుపేట, మే 25 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలంలోని లింగన్నపేటతో పాటు పలు గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు విత్తన ఎంపికలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు.. విత్తన ఎంపికలో, ఎరువుల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని క్లస్టర్ ఏఈఓ అనూష తో పాటు ఏఈఓ లు సూచనలు అందిస్తున్నారు. వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి.గడువు దాటినా విత్తనాలు, చిరిగిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి ఇచ్చిన ప్యాకెట్లు కొనుగోలు చేయొద్దు. బిల్లుపై విక్రయదారుని పేరు, ప్రభుత్వాల అమ్మకాల పన్ను నెంబర్, విక్రయదారుడి సంతకం, తేదీ, రకం పేర్లు, బ్యాచ్‌నంబర్, గడువు తేదీలు, నికర తూకం, ధర, కంపెనీ పేరు తప్పనిసరిగా నమోదు చేయాలి. కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్ద తూకం వేయించాలి.గ్రామాలలో తక్కువ ధరకు ఎక్కువధరకుఅమ్మేవారి వివరాలు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని సూచించారు. వేరే రాష్ట్రాల నుండి గాని వేరే జిల్లాల నుండి గాని విత్తనాలు తీసుకువచ్చి ఎవరైనా నఖిలీ విత్తనాలు అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని క్లస్టర్ ఏఈఓ లు రైతులను కోరారు.

# ఉపాధి హామీలో నిర్మించిన గొర్రెల షెడ్డు



- ఉపాధి హామీ బిల్లులు చెల్లించండి
- గేదెల షెడ్డుల బకాయిలు రూ.14లక్షల
- ఏడాది నుండి నిలిచిన నిధులు.
- అధికారుల చుట్టూ తిరుగుతున్న రైతన్నలు

**గంభీరావుపేట, మే 25 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ పథకం ద్వారా పాడి గేదెలు గొర్రెలకు షెడ్డు నిర్మాణాలు చేసి బిల్లులు రాక రైతులు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రూ.లక్షలు ఖర్చు చేసి షెడ్డులు నిర్మాణం చేపట్టారు. షెడ్డు నిర్మాణం కోసం అయ్యే ప్రతి వస్తువు రైతులు కొనుగోలు చేయడం వాటి నిర్మాణం కొరకు రైతులే ఖర్చులు భరించారు. మండల వ్యాప్తంగా 20మంది గేదెల షెడ్డులు, ఇద్దరు గొర్రెల షెడ్డులు ఉపాధి హామీ పథకంలో నిర్మించారు. గంభీరావుపేట మండలంలో మొత్తం 10 గ్రామాలలో 20 గేదెల షెడ్డులు గాను బకాయి రూ.12.40,000, రెండు గొర్రెల షెడ్డులకు రూ.1.74,0 మొత్తం రూపాయలు 14 లక్షల 14 వేల రూపాయలు నిధులు రాక పెండింగ్ లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో షెడ్డులు నిర్మించుకున్న రైతులు అధికారుల కార్యాలయ చుట్టూ తిరుగుతున్నారు. ఏడాది నుండి బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. చేతిలో డబ్బులు లేకున్నా ముందస్తుగా అప్పు తెచ్చి షెడ్యూల్ నిర్మిస్తే ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదని వడ్డీ పెరగడంతో పాటు ప్రభుత్వం నుంచి బిల్లు విడుదల కాక అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని, వెంటనే నిధులు మంజూరు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

### బిల్లులు చెల్లించండి సారు...



మాది నర్మాల గ్రామం. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గేదెల షెడ్డు నిర్మాణం చేపట్టాను. ఏడాది గడుస్తున్నా ఇంతవరకు బిల్లు రావడం లేదు. అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా గాని ఇవాళ రేపు వస్తాయంటూ సమాధానం చెబుతున్నారు. మండలంలో చాలామంది షెడ్లు నిర్మించి బిల్లులు రాక అప్పులు చేసి అవస్థలు పడుతున్నారు. తొందరగా నిధులు విడుదల చేస్తే బాగుంటుంది.

*– ఆర్ ఆంజనేయులు, రైతు (నర్మాల) గంభీరావుపేట*

### త్వరలో నిధులు మంజూరు...



మండలంలో గేదెల గొర్రెల షెడ్డుల బిల్లులు పెండింగ్ లో ఉన్న మాట వాస్తవమే. షెడ్డుల బిల్లులను అప్లోడ్ చేశాం. నిధులు లేమి కారణంగా అవి వారి ఖాతాలో జమకాలేదు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగానే వారి ఖాతాలోనే జమవుతాయి. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

*– అరుణ, ఏపిఓ గంభీరావుపేట*



తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత పాలడుగు జానయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఆయన జన్మదినం పురస్కరించుకొని నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

*– కూకట్ పల్లి, మే 25 (నిఘా న్యూస్):*

## పటేల్ నగర్ పరిసరాల్లో రోడ్లపై ఆక్రమ పార్కింగ్

### చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిఐ కి వినతి



**అంబర్ పేట్, మే 25 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని పటేల్ నగర్ చౌరస్తా, గ్రీన్ ల్యాండ్ హొటల్ పరిసరాల్లో రోడ్లపై పెరిగిపోయిన అక్రమ పార్కింగ్‌ను నివారించాలని డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ గౌడ్, నాగేష్ ముదిరాజ్,సమీర్, సంతోష్ చారి,సద్దాం తదితరులు అంబర్ పేట ట్రాఫిక్ సిఐ లెనిన్ బాబును శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ ప్రాంతంలోని మూల మలుపుల వద్ద నిత్యం వందలాది వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. దీంతో ఆర్టీసీ బస్సులు మలుపు తీసుకోవడం చాలా కష్టంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని బస్సు డ్రైవర్లు కండక్టర్లు, ప్రయాణికులు అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ట్రాఫిక్ సిఐ సిబ్బందిని అక్కడికి పంపించారు. రోడ్లపై అక్రమంగా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. నో పార్కింగ్ లో ఉన్నటువంటి వెహికిల్స్ కి చాలన్లు విధిస్తామని ఆయన తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు

### గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్



**గంభీరావుపేట, మే 25 (నిఘా న్యూస్):** నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్టు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనాలు, ఎరువుల విక్రయాలపై డీలర్లు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగులమందులు అమ్మితే సహించేది లేదని, హెచ్చరించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ప్రతి దుకాణం ఎదుట ఎరువులు, విత్తనాల ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీలర్ షాప్ లైసెన్స్ వివరాలను ప్రదర్శించాలని చెప్పారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిష్టర్లలో పొందుపరచాలని చెప్పారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే దాకా భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్ట పోయినట్లయితే ఆయా కంపెనీల నుంచి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో విస్తరణాధికారులు సాయి తేజ రాకేష్ అనూష గౌతమి మండలంలోని 22 మంది లైసెన్స్ డ్ డీలర్లు, ఫెర్టిలైజర్స్ యజమానులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి సాయం

### పదవ తరగతి మిత్రుల చేయూత



**గంభీరావుపేట, మే 25 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కర్రోల్ల రాజు కుటుంబానికి ఆపద్బాంధు 2002 10వ తరగతి మిత్ర బృందం 30వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. బీఎస్పీ నాయకుడు కర్రోల్ల రాజు గొల్లపల్లి నుండి నర్మాలకు వస్తున్న సమయంలో ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్ల పేట గ్రామ సమీపాన రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో 2002 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శనిగరం నరేష్ గేరిగంటి బాలనర్స్ వీరబోయిన సత్యం దోసల చంద్రం తిరు నగరి పవన్ కుమార్ నల్ల రాజకుమార్ దోసల వికాస్ బాబు ఆకునురి రమేష్ దండ బోయిన విజయ్ గొర్రె కిషోర్ పిట్ల లక్ష్మణ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




ఉద్యమకారుడు ఈశ్వరయ్య జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తో కలిసి ఈశ్వరయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంతం మోహన్ పిఎసిఎస్ చైర్మన్ జనార్ధన్ మహేందర్ శంకేసి రాధిక గుండు సదానందం అవునూరి లక్ష్మి మునుకుంట్ల రజిని చిట్ల రామ కడప కవిత పాల రంజిత్ యాక లక్ష్మి గంద్రతి మల్లికార్జున్ దేవుళ్ళ పెళ్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

*– వరంగల్, మే 25 (నిఘా న్యూస్)*

# రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్

### ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో పోలీసుల నిర్ణయం



**ఖమ్మం, మే 25 (నిఘా న్యూస్):** ఈ నెల 27వ తేదిన జరగనున్న వరంగల్– ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో రెండు రోజులు పాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు వరకు కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా రెండు రోజుల పాటు డ్రై డేగా ప్రకటించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా మల్లేశం



**వలిగొండ, మే 25 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామం లో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా పాలకూర్ల మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం ఎన్నికల అధికారి కె.దశరథ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు సమక్షంలో ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాలకూర్ల మల్లేశం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. ఉపాధ్యక్షులుగా పాలకూర్ల ఎల్లయ్య, కార్యదర్శిగా నల్లబోలు మచ్చ గిరి. కమిటీ సభ్యులు గాజుల రాజయ్య, గాజుల మల్లయ్య ,గాజుల వెంకటేశం,పాలకూర్ల వెంకటేశం, పాలకూర్ల రాములు గుండు స్వామి నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల అంజయ్య, పాలకూర్ల యాదయ్య, పాలకూర్ల అంజయ్య, పాలకూర్ల ఆనందం, పాలకూర్ల శ్రీను గాజుల వెంకటేశం పాలకూర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**జీలుగుమిల్లి, మే 25 (నిఘా న్యూస్):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని కామయ్యపాలెం గ్రామంల శివారులో శనివారం పేకాట రాయుడు శిబిరాలపై పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి అదుపులోకి తీసుకొని వారి వద్ద 1560 నగదు నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కారం కోరబడిన జీవితాలు చిన్నాభిన్నం

### శ్రీశ్రీశ్రీ మహాయోగిని మాణిక్యేశ్వరి మాతాజీ



**కుత్బుల్లాపూర్, మే 25 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పిల్లలకు యుక్త వయస్సు రాకమునుపే మంచి మాటలు తిండి మంచి అలవాట్లు మంచి సాంగత్యం అలవర్చాలి నేటి పిల్లల్లో ఈ సంస్కారములు కొరవడి జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారు. మొక్కై వంగనిదే మానై వంగునా అన్నట్లు పిల్లలకి చిన్నతనంలోనే మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరచాలి. నీతి పద్యాలు శతకాలు స్తోత్రాలు శ్లోకాలను నేర్పించాలని చెప్పారు. శ్రీశ్రీశ్రీ మహాయోగిని మాణిక్యేశ్వరి మాతాజీ సంస్కార శిక్షణ సంస్కృతి రక్షణ చేయాలని అనేవారు వారి ఆజ్ఞమేరకు ప్రతి సంవత్సరం మే నెలలో బాలసంస్కార శిక్షణ శిబిరాన్ని మాఅన్నవిఠ్ఠల్‌రెడ్డిబారిసౌజన్యంతో నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్పొరేటర్ జగన్ సహకారం ఇటీవలే జరిగిన ప్రతిష్ఠలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి పెద్దలు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మిత్రులు బలరాం గౌడ్ సహాయ సహకారములు మరువలేనివని అన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు మల్లికార్జున స్వామి గాలుం విచ్చేసిన అతిథులకు పేరెంట్స్‌లకు మాతాజీ ఆశీస్సులు అందించారు. మాతాజీ ప్రతినిధిగా పూజ్యులు శ్రీశ్రీ వీరాచార్య స్వామి అనుగ్రహ సందేశమిచ్చారు.

## పులివర్తిని పరామర్శించిన గురజాల



**చిత్తూరు, మే 25 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం దగ్గర ఇటీవల వైసీపీ అల్లరి మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నానికి పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఈ మేరకు శనివారం చిత్తూరు నగరంలోని బీవీ రెడ్డి కాలనీలోని పులివర్తి నాని నివాసంలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.టిడిపి జిల్లా అధ్యక్షులు డా.సి.ఆర్. రాజన్ ,ఇతర ముఖ్య నేతలు కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని మనోధైర్యాన్ని నింపారు.

# తీన్మార్ కోసం ఇంటింటా ప్రచారం



### మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్

**డోర్నకల్, మే 25 (నిఘా న్యూస్):** నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రు నాయక్, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించి బ్యాలెట్ పేపర్లో రెండవ వరుసలో మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని యువకులను మేధావులను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్, శనివారం మండలంలోని ఉయ్యాలవాడ వెన్నారం టేకుల తండా రామకుంట తండా బూరుగుపాడు దుబ్బ తండ గ్రామంల లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రు నాయక్ ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉద్యోగాలు గత ఎన్నికలలో ఇచ్చిన ఆరు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందించటం జరుగుతుందని, నలగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని, గత పది సంవత్సరాల నుండి బి ఆర్ ఎస్ ఆనాటి ప్రభుత్వం పై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు మల్లన్న అలాంటి నాయక లక్షణాలు ఉన్న మల్లన్నను బ్యాలెట్ పేపర్ లోని రెండవ వరుసలో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రజానాయకుడు బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ సంక్షేమ పథకాలు అభివృద్ధి అందిస్తారని యువతకు ఉద్యోగల కోసం కృషి చేస్తారని కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న ను గెలిపించాలని గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ తాళ్లూరి రామయ్యా మాజీ వెన్నారం ఎంపీటీసీ శెట్టి వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు డబ్బా శ్రీను. మాలోత్ భావసింగ్ ఎడమకంటి రవి ఇస్లావత్ శ్రీను, మండల యూత్ అధ్యక్షుడు ఇస్లావత్ అనిల్. రాంబాబు కొప్పుల రంజాన్ నందిగామ రామ్ రెడ్డి, రెడ్డి బోయిన సురేష్, వంకాయల పాటి రామారావు. కొత్త ఉపేందర్, సోమనబోయిన నరసింహ రావు. కాటిని శ్రీనివాస్. లింగన్న బోయిన వెంకటేష్. వెంకట్ శ్రీధర్ అశ్వక్ దుబ్బ తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ వెంకన్న అజ్మీర రామ్ లాల్.

# జిల్లాలో మారిన పోలీసు స్టేషన్ ఫోన్ నెంబర్లు

### జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్



**సంగారెడ్డి, మే 25 (నిఘా న్యూస్):** జిల్లా ప్రజలకు మెరుగైయిన పోలిస్ సేవలు అందించేందుకు 29 పోలీస్ స్టేషన్ల పరిధి లో ల్యాండ్ లైన్ ఫోన్ బదులు కొత్త సిమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల అకావ వర్షాలు వల్ల ల్యాండ్ లైన్ ఫోన్లు సరిగా పనిచేయక పోవడంతో ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పోలీసులకు సరైన సమయంలో సమాచారం చేరక పోవడంతో ప్రజల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దూరం చేయుటకు సిమ్ కాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ కొత్త సిమ్స్ కార్డులు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. 29 పోలీసు స్టేషన్ లలో సేవలు ల్యాండ్ ఫోన్ స్థానంలో కొత్త సిమ్స్ అలర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాతావరణంలో సంభవించే మార్పులైన ఈదురు గాలులు, వర్షం, తదితర కారణాల వలన లాండ్ లైన్ కనెక్షన్ కట్ అవడం వల్ల ఆపద సమయంలో పోలీసులను, సంప్రదించలేక సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులకు ఎదుర్కొనల్సి వస్తుందన్నారు. ఈ ఇబ్బందులను అదిగమించడానికై పాత లాండ్ లైన్ ఫోన్ స్థానంలో కొత్త సిమ్స్ అలర్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నందు విధులలో వున్న డ్యూటి ఆఫీసర్ వద్ద ఈ ఫోన్ ఉంటుందని, ఈ ఫోన్ నెంబర్స్ నిరంతరం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.

# చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలి

### అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డా.హేమలత



**అంబర్ పేట, మే 25 (నిఘా న్యూస్):** చెత్త రహిత ప్రాంతంగా అంబర్ పేట సర్కిల్ ను తీర్చిదిద్దుతామని జిహెచ్ఎంసి సర్కిల్ 16 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత అన్నారు. శనివారం సెకండరీ కలెక్షన్ ట్రాన్స్ పోర్ట్ పాయింట్ ను ఆమె ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించి,స్వచ్ ఆటో డ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ అంబర్ పేట సర్కిల్ పరిధిలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ ప్రతిరోజు జరగాల్సిందేనని ఆదేశించారు.ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసే క్రమంలో ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయరాదని, ప్రభుత్వం సూచించిన రుసుమును తీసుకోవాలన్నారు. ప్రజలతో ఇష్టానుసారంగా మాట్లాడకుండా చెత్త సేకరణపై పూర్తి స్థాయి దృష్టి పెట్టాలని స్వచ్ ఆటో డ్రైవర్లకు ఆమె సూచించారు. నగరంలో జీవీపీ ఎలిమినేషన్ లక్ష్యం చేరుకోవాలంటే స్వచ్ ఆటో డ్రైవర్ల సహకారం కీలకం అని పేర్కొన్నారు. గతంలో ఉన్న గార్బేజ్ వాల్నరేబుల్ పాయింట్స్ ను కొంత వరకు తొలగించగలిగామని, అదే స్ఫూర్తి తో జనం సహకారం తీసుకొని కమిషనర్ రోనాల్డ్ రాస్ ఆదేశాల మేరకు హైదరాబాద్ ను,అంబర్ పేట్ ను స్వచ్ నగరం గా,ప్రాంతంగా తీర్చిదిద్దడానికి నడుం బిగించాలని ఆమె కోరారు. స్వచ్ ఆటో డ్రైవర్లు ఎలాంటి జీతం లేకుండా చెత్త సేకరిస్తేనే వారి జీవనం గడుస్తుందని తెలిపారు. ఈ క్రమంలో అందరం రోడ్ల మీద చెత్త వెయ్యకుండా ఉంటే, స్వచ్ఛ ఆటో కార్మికులను ఆదుకోవడమే కాకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేసిన వారమవుతామన్నారు. ప్రతి నెల తగిన రుసుము చెల్లించి స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు చెత్త ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్, రాంకీ సిబ్బంది, స్వచ్ ఆటో డ్రైవర్లు,సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# రెండవ విడత నాడు-నేడు పనులపై సమీక్ష



**పీలేరు, మే 25 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివ ప్రకాష్ రెడ్డి శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటపల్లి బాలురు బాలికలు కేంద్రాలలో జరుగుతున్న పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేయడమైనది. పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అలాగే మనబడి, రెండవ విడత నాడు–నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణాలను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అలాగే విద్యా కానుక నిల్వ కేంద్రమైన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేసి వస్తువులు ఎక్కడెక్కడ నిల్వ ఉంచడానికి ఏ విధంగా ప్లాన్ చేసుకున్నారు. విద్యా కానుక కిట్లను ఎలా ప్యాక్ చేస్తారు,ఎలా పంపిణీ చేస్తారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత మండల విద్యాశాఖ కార్యాలయంలో మనబడి, నాడు–నేడు కార్యక్రమం జరుగుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో సమీక్ష నిర్వహించి పనులు త్వరితగతిని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతివారం రెండు పాఠశాలలు ఆల్ కాంపోనెంట్స్ పూర్తవునట్లు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డోర్లు, కిటికీలు సప్లై కానందున పనులు పూర్తి కావడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సదరు అధికారులతో మాట్లాడి త్వరగా పంపిణీ జరిగినట్లు ఆదేశించారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ సమీక్షించి సర్వే సంపూర్ణంగా పూర్తి చేయవలసిందిగా కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంట ఏ.ఎస్.ఓ నాగేందర్ రెడ్డి,పీలేరు మండల విద్యాశాఖ అధికారి అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, సిఆర్పిలు ,మండల కార్యాలయం సిబ్బంది, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ప్రకృతి ఐదు నిమిషాల్లో విలయ తాండవం సృష్టించింది.గాలి దుమారంతో బీభత్సం, చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ కు అంతరాయం కలిగింది.మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయం సమీపంలో చెట్టు విరిగి కారు ధ్వంసమైంది.గూడెం గ్రామంలో గాస్పల్ చర్చ్ గాలి దుమారానికి చర్చి రేకులు ఎగిరి పోవడం జరిగింది.ప్రభుత్వం ఆదుకోవాలని పాస్టర్ దేవానందం విజ్ఞప్తి చేశారు.

*–ముస్తాబాద్, మే 25 (నిఘా న్యూస్):*

## విద్యార్థులకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్, మే 25 (నిఘా న్యూస్):** విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా, వారికి దగ్గరగా ఉండే ప్రాంతంలో పాఠశాలలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్ గూడ ఇంద్రానగర్ ప్రైమరీ స్కూల్, 28వ డివిజన్ లోని జిల్లా గ్రంథాలయం దగ్గర్లో నూతనంగా నిర్మిస్తున్న హై స్కూల్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ డివిజన్ లోని జేఎన్ఆర్ఎం కాలనీ విద్యార్థులు కుర్మల్ గూడా గ్రామానికి వెళుతున్న కారణంగా అక్కడే స్కూల్ నిర్మించాలని గతంలోనే నిర్ణయించినట్లుగా, ఈ విద్యాసంవత్సరానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రోహిణి రమేష్ ముదిరాజ్, ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నఖిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారి అరెస్టు




**తాండూరు, మే 25 (నిఘా న్యూస్):** కష్టజీవులైన రైతులు అహర్నిశలు కష్టం చేసి పంటను పండిస్తే, ఈ మోసగాళ్లు రైతులకు నఖిలీ విత్తనాలు విక్రయించి, రైతులు పండించిన పంట పండక ఇటువంటి మోసగాళ్లతో రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి దాపురిస్తుందని కొందరు రైతులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. బషీరాబాద్ మండల పరిధిలోని ఏక్మాయి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు నఖిలీ విత్తనాల సంచులతో రైతులకు విక్రయించడానికి సిద్ధమైన సమయంలో సమాచారం తెలుసుకున్న బషీరాబాద్ మండల ఎస్ ఐ రమేష్ మండల వ్యవసాయ అధికారి వెన్నెల సూర్య ప్రకాష్ ఏక్ మై గ్రామానికి పర్యటించి వారి దగ్గర ఉన్న నఖిలీ పత్తి విత్తనాల సంచులను పరిశీలించగా అవి నాసిరకం విత్తనాలు అని తేలడంతో నఖిలీ పత్తి విత్తనాల విక్రయదారులైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన మధు కంటి గ్రామానికి చెందిన బోయింది విట్టలప్పను, దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇర్లపల్లి గ్రామానికి చెందిన చిన్న గుంట వెంకట్రాములను బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. నాలుగు క్వింటాల్ 15 కేజీల నాసిరకం విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో వసతులపై దృష్టి

### ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్



**దమ్మపేట, మే 25 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ సందర్శించారు, ఈసందర్భంగా పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి స్థాయి మౌళిక వసతులు కల్పించడానికి కృషి చేయాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. అలానే టాయిలెట్ బాత్ గదులు దార్మెటరీ తరగతి గదులు పరిశీలించి అన్ని గదులలో సరిపడ ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు డార్మిటరీ గదులలో సరిపడ బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల వాతావరణం ఎప్పుడు ఇంటి వాతావరణంలా పరిశుభ్రత, పచ్చదనంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ఉదయ్ భాస్కర్, ఏటిడిఓ చంద్రమోహన్. ఏఈ సుబ్బరాజు,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోలెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని సీసల గోదాంను తొలగించాలి

### వెంకటేశ్వర కాలనీ వాసుల డిమాండ్



**అబ్దుల్లాపూర్ మెట్, మే 25 (నిఘా న్యూస్):** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు వెంకటేశ్వర కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేసిన సీసల గోదామును తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీ ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేసిన సీసల గోదాంకు రోజు వాహనాలు పాత సీసల లోడుతో వస్తుండడం లోడింగ్, అన్లోడింగ్ సమయంలో శబ్దాలు , దుర్వాసనతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. రాత్రి వేళ సీసల గోదాం ముందు పగిలిన సీసం పెంకులు గుచ్చుకుంటాయనే భయంతో రోడ్డుపైన వెళ్లలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. విషయం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని, అధికారులు సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు సీసల గోదామును తొలగించి సమస్యను పరిష్కరించాలని లేనిచో సమస్యను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

# ఫ్రీ లెఫ్ట్‌కు అడ్డంగా ఉన్న...

### ట్రాఫిక్ పోలీస్ చెక్ పోస్టును తొలగించండి



**రాజేంద్రనగర్, మే 25 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ చౌరస్తాలో గల హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర రోడ్డుపై నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ చెక్‌పోస్టు,ఫ్రీ లెఫ్ట్‌కు అడ్డుగా ఉందని దీంతో రాకపోకలకు ఆటంకం కలుగుతుందని వెంటనే తొలగింప చేసేందుకు అధికారులను ఆదేశించాలని కోరుతూ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైబరాబాద్ ట్రాఫిక్ డీ.జోయెల్ డేవిస్ ను సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజెఎంసి ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు విజయ్ పద్మనాభం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసి కోరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ బాబు మాట్లాడుతూ..గతంలో ట్రాఫిక్ తక్కువగా ఉండేదని అన్నారు. రానురాను వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం వలన జాగీర్ కూడలి వద్ద సమస్య జఠిలం అయ్యిందని దీనికి తోడుగా ట్రాఫిక్ చెక్ పోస్ట్ అడ్డంగా ఉండడంతో లెఫ్ట్ ఫ్రీ వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.కావున త్వరగా చెక్ పోస్ట్ ను ఇక్కడి నుండి తొలగిస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే పిడి ఆక్ట్ తప్పదు

### వ్యవసాయాధికారి సంజీవరెడ్డి



**రామడుగు, మే 25 (నిఘా న్యూస్):** కల్తీ విత్తనాలు అమ్మినవారిపై పిడి ఆక్ట్ నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా టాస్క్ ఫోర్స్ తనిఖీలలో భాగంగా రామడుగు ఎస్సై సురేందర్ తో కలిసి రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని ఫర్టిలైజర్ షాపులైన మన గ్రోమోర్ సెంటర్, వాని ట్రేడింగ్ కంపెనీ లలో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా షాప్ లలోని రికార్డులను పరిశీలించి వారు నిబంధనల ప్రకారం సక్రమంగా రికార్డులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మిగిలిన అన్ని ఫర్టిలైజర్ షాపుల వారు కూడా అన్ని రిజిస్టర్ లను ఖచ్చితంగా మెయింటైన్ చేస్తూ బిల్లులను ఎప్పటికపుడు నమోదు చేయాలని కోరారు.

# గంధంగూడ గ్రామ కంఠం స్థలం స్వాహా

### నిర్మాణ అనుమతులు రద్దు చేసి స్థలాన్ని పరిరక్షించాలని

### హెచ్‌ఎండిఏ కమిషనర్ కు ఫిర్యాదు



**రాజేంద్రనగర్, మే 25 (నిఘా న్యూస్):** గండిపేట మండలం బండ్లగూడ జాగిర్ గంధంగూడ గ్రామకంఠం పరిధిలోని సుమారు 760 గజాల స్థలం కబ్జాకు గురైందని కొందరు దర్జాగా కబ్జాచేసి యాదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆ స్థలాన్ని పరిశీలించి పరిరక్షించాలని కోరుతూ హెచ్‌ఎండిఏ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు దుద్దు ఆకాష్ భోగాల శ్రీకాంత్.ఈ మెరకు వారు మాట్లాడుతూ గతంలో స్థానిక మండల కార్యాలయంలో తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తక్షణమే స్పందించి అక్రమంగా పొందిన నిర్మాణా అనుమతులను వెంటనే రద్దు చేసి కోట్ల రూపాయలు విలువ గ్రామ కంఠం స్థలాన్ని కబ్జాదారుల చెర నుంచి పరిరక్షించి ప్రజల అవసరాల నిమిత్తం ఉపయోగించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

# ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి



**మోత్కూరు, మే 25 (నిఘా న్యూస్):** బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించలని శనివారం మోత్కూర్,ఆరెగూడెం, ఇంద్రానగర్,ధర్మపురం, పద్మావతి కాలనీ,పద్మశాలి కాలనీ లో పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి గుజ్జ సోమనసయ్య మాట్లాడుతూ నల్గొండ- వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ గా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ఈనెల 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు గతంలో మాదిరిగా మోసపోకుండా గుజ్జల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలన్నారు. పదవులు,కేసుల మాఫీ కోసం ఎన్నికల్లో పోటీ చేసే నాయకులను కాకుండా ప్రజలకు సేవ చేయాలన్న భావనతో రాజకీయాల్లోకి వచ్చిన వారికి మాత్రమే అవకాశం ఇవ్వాలని కోరారు.ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో సమస్యలను లేవనెత్తడంతో పాటు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నుంచి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి సైతం దోహద పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోత్కూర్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య,జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్,ఏనుగు జితేందర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేష్, బాబు జక్క మోహన్ రెడ్డి, మధుసూదన్, గుంటి సతీష్ సజ్జన మనోహర్,కందుకూరి ప్రకాష్,దంతూరి భాను, నెలిగొండ మచ్చగిరి,రేగోటి శ్రీనివాస్,మల్లె పోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎల్లమ్మ సిద్దోగం జాతర

### ప్రతి ఐదు సంవత్సరాలకి ఓసారి నిర్వహణ

**గంభీరావుపేట, మే 25 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్దోగం జాతర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్వాంగ సుందరంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. విద్యుత్ కాంతులతో దేవాలయం వెలిగిపోతోంది. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా మండల ప్రజలు భావిస్తారు.నాటి గౌడ పెద్దలు సమిష్టి కృషితో చుట్టుపక్కల ఈ జిల్లాలోని విధంగా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ రేణుకా మాత దేవాలయం 1972నిర్మాణం చేసిన అమ్మవారి విగ్రహం. అతి సుందరంగా అదంగా ఉండే విధంగా నిర్మాణం చేసి భక్తులందరినీ, ఆనందంతో పాటు ఆశ్చర్య భరిత మైనటువంటి విధంగా అందరికీ ఆశీర్వాదాలు అందిస్తూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వైభవంగా జమ్మదగ్ని రేణుకా మాత కళ్యాణ మహోత్సవం జరుపుకుంటూ ఎల్లమ్మ సిద్ధియోగం నిర్వహిస్తున్నారు.అదే క్రమంలో ఎల్లమ్మ సిద్ధియోగం ఈ సంవత్సరం గౌడ సంఘం సభ్యులందరూ సమిష్టిగా ఘనంగా నిర్వహించడానికి సుందరమైన అలంకరణతో రంగులతో తీర్చిదిద్ది వైభవంగా మహోత్సవం జరపడానికి సన్నాహాలు చేస్తూ ఉన్నారు. దీనికి గౌడ సంఘం సభ్యులందరూ సహకరిస్తూ కొందరు ఆర్థికంగా చేయూతనిచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు.26 ఆదివారం నుండి 28 మంగళవారం వరకు జరిగే మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం రేణుకా



మాత జమదగ్ని కళ్యాణ మహోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. సోమవారం పోచమ్మ బోనాలు మంగళవారం ఎల్లమ్మ బోనాలు ఎల్లమ్మ పట్నం సిద్దుల వేషాలు గావు పట్టుట ఒడి బియ్యం పోయుట బైండ్ల వారి కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి భక్తులందరూ విశేషంగా పాల్గొనడం జరుగుతుందని ఇట్టి మహోత్సవ కార్యక్రమం కార్యక్రమానికి అందరూ హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గౌడ సంఘం నేతలు కోరారు.

# మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదు

- బంగాళా ఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ



**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** ఎండి సూచనల ప్రకారం తూర్పుమధ్య బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం శనివారం రాత్రికి తుపానుగా బలపడుతుందని ఉత్తరంవైపుగా కదులుతూ రేపు ఉదయానికి తీవ్రతుపానుగా మారి అర్ధరాత్రి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీరాల సమీపంలో సాగర్ ద్వీపం-ఖేపుపరా మధ్య తీరం దాటే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వివరించారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని సూచించారు. దక్షిణ కేరళ పరిసరాల్లో సముద్రమట్టానికి సగటున 5.8కిమీ వరకు ఆవర్తనం విస్తరించి ఉందని మరో ఆవర్తనం ఈశాన్య మధ్యప్రదేశ్ సమీపంలో విస్తరించిందని తెలిపారు. రాజస్థాన్ నుండి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో రేపు పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం 6 గంటల నాటికి అనంతపురం రాయదుర్గంలో 38.5మిమీ, విజయవాడ తూర్పులో 34.5మిమీ, గుంటూరు జిల్లా తాడేపల్లిలో 30.5మిమీ, ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో 30.5మిమీ, విజయవాడ సెంట్రల్ లో 30.2మిమీ, కృష్ణా జిల్లా ఉంగుటూరులో 29.2మిమీ, ఏలూరు జిల్లా నూజివీడులో 27.2మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 25 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్లు తెలిపారు.

# సాధారణ ప్రసవాలకే గర్భిణీ స్త్రీలు సంసిద్ధులు కావాలి

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సరిత



**వికారాబాద్, మే 25 (నిఘా న్యూస్):** సాధారణ ప్రసవం అంటేనే నొప్పులు. తల్లి గర్భాశయం నుండి పిండం బయటికి రావాలంటే దారి తెరుచుకుని రావాల్సి వస్తుంది. కావున గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవ నొప్పులు సహజం అని ప్రసూతి వైద్య నిపుణులు (సివిల్ అసిస్టెంట్ సర్జన్) డాక్టర్ సరిత సాధారణ ప్రసవానికి నిర్వచనం స్పష్టంగా వివరించారు. కావున గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవ నొప్పులకు భయపడకుండా సాధారణ ప్రసవానికి సంసిద్ధులై ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్య నిపుణులు (సివిల్ అసిస్టెంట్ సర్జన్) డాక్టర్ సరిత మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నవజాత శిశువులకు వైద్య నిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. సాధారణ ప్రసవంతో తల్లి శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సాధారణ ప్రసవం తర్వాత బాలింతకు నొప్పులు ఉండవని పేర్కొన్నారు. అదేవిధంగా నవజాత శిశువు సంరక్షణ తల్లి చూసుకుంటుందని స్పష్టం చేశారు. తల్లిపాలు సకాలంలో శిశువుకు అందుతాయని తెలిపారు. తల్లికి శిశువుకు మధ్య మంచి అనుసంధానం ఏర్పడుతుందని వెల్లడించారు. మొదటి కాన్పు సాధారణ ప్రసవం అయితే, రెండవ కాన్పు సైతం సాధారణ ప్రసవం అవుతుందని భరోసా కల్పిస్తూ, సాధారణ ప్రసవం అవశ్యకతను గర్భిణీ స్త్రీలకు స్పష్టంగా వివరించారు. శస్త్ర చికిత్సతో మొదటి కాన్పు అయితే, రెండవ కాన్పు సైతం శస్త్ర చికిత్సతో చేయబడే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. శస్త్రచికిత్సతో ప్రసవం అయిన బాలింతలు శిశు సంరక్షణ చూసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని వెల్లడించారు. బాలింతలకు నొప్పులు తప్పవని సూచించారు. రక్తహీనతకు గురి అయ్యే అవకాశం ఉందని గుర్తు చేశారు. తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడడానికి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కావున తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే గర్భిణీ స్త్రీలు శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేయించుకోవాలని కోరారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల మేరకు ఆరోగ్య నియమావళిలో భాగంగా డాక్టర్లు సూచించిన ప్రకారం ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమైన మార్గం అని హితవు పలికారు. డాక్టర్లు సూచించిన మాత్రలు క్రమం తప్పకుండా సమయానుసారంగా తీసుకోవాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయాను సారంగా సమతుల్యంగా తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు సాధారణ వ్యాయామం తప్పనిసరి చేయాలని పేర్కొన్నారు. కనీసం అరగంట సేపు కాలినడక అన్న నడవాలని సూచించారు. అధిక నీరు త్రాగాలన్నారు. డాక్టర్లు సూచించిన ఆరోగ్య నియమావళిని గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పాటించి, సాధారణ ప్రసవంమే చేయించు కుంటామని ధైర్యంతో ఆసుపత్రికి సందర్శించి పండంటి శిశువులను గర్భిణీ స్త్రీలు జన్మనిస్తారని ఆకాంక్షించారు.

# కలం నిఘా ఎఫెక్ట్.. అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అబ్దుల్లాపూర్ మెట్, మే 25 (నిఘా న్యూస్):** కలం నిఘా దినపత్రికలో శనివారం ప్రచురితమైన "పెద్దఅంబర్ పేట లో అక్రమ నిర్మాణాలు ఫుల్ చర్యలు నిల్ అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పెద్దఅంబర్ పేట్ సర్వే నం .169,170,183 149 బలిజగూడ రోడ్డులో అనుమతులు లేని కమర్షియల్ షట్టర్ నిర్మాణాలను, సర్వే నం.272, 273లో గోడౌన్ ను జెసిబితో కూల్చివేసిన అధికారులు పసుమాముల గ్రామ సర్వే నెం.454లో రోడ్డుకు అడ్డంగా తీసిన పునాది నిర్మాణాన్ని పూడ్చివేశారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 33 అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు అందజేశామని చెప్పిన అధికారులు వాటిలో కొన్ని చిన్న కమర్షియల్ షెటర్లు, ఒక షెడ్డును మాత్రమే కూల్చి మిగిలిన కమర్షియల్ షెడ్లు, సెల్లార్ లు, భారీ షెడ్ ల పైన ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందని మిగిలిన అక్రమ నిర్మాణాల పైన కూడా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. కూల్చివేత కార్యక్రమంలో కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి టి పి ఓ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పేరాడ తిలక్ గృహ నిర్బంధం

### మృతుని కుటుంబానికి పరామర్శకు వెళ్తున్న వైసిపీ ఎంపి అభ్యర్థి




**శ్రీకాకుళం, మే 25 (నిఘా న్యూస్):** మృతుని కుటుంబానికి పరామర్శకు వెళ్తున్న వైఎస్ఆర్సీపీ ఎం.పి.అభ్యర్థి పేరాడ తిలక్ ని మరలా అడ్డుకొని గృహ నిర్బంధం చేసారు. కోటబొమ్మాలి మండలం నిమ్మాడ పంచాయతీ చిన్న వెంకటాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త తోట మల్లేష్ పై తెలుగుదేశం నాయకులు దాడి చేసి హత్య చేయడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు బయలుదేరిన శ్రీకాకుళం వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ ని పోలీసులు శనివారం రెండో సారి అడ్డుకున్నారు. మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు సోమవారం బయలు దేరిన తిలక్ ను కణితివూరులో హౌస్ అరెస్ట్ చేయాగా,మళ్లీ శనివారం చిన్నవెంకటాపుర వెళ్లేందుకు తిలక్ తన అనుచరులతో బయలుదేరగా నందిగాం ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు కణితి ఊరులో గృహనిర్బంధం చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కింజరాపు అచ్చన్నాయుడు హరిప్రసాద్, రామ్మోహన్ నాయుడు ప్రోత్సాహంతో మల్లేసుపై తెలుగుదేశం నాయకులు దాడులకు పాల్పడి అతి దారుణంగా హత్య చేశారని మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా గృహ నిర్బంధాలు చేయడం ఎంతవరకు సమంజసం అని వైఎస్ఆర్సిపి నాయకులు ప్రశ్నించారు.తక్షణమే నిందితులను శిక్షించి మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**వలిగొండ, మే 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో విత్తన డీలర్లు రైతులను మోసం చెసి నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఏ డి ఏ దేవీసింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ ఏజెన్సీ, బాలాజీ ఫెర్టిలైజర్స్, అన్నదాత ఫెర్టిలైజర్స్ దుకాణాలలో రికార్డులు పరిశీలించి ఆయన మాట్లాడుతూ వచ్చే సీజన్లో రైతులను మోసగించి నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు కొన్న వెంటనే బిల్లు తీసుకోవాలని రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి అంజనీ దేవి, ఏ ఈ ఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డిని గెలిపించండి



**వరంగల్, మే 25 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో శనివారం 40వ డివిజన్లో సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి విద్యావేత్త మంచి మేధావి అయిన ఏనుగుల రాకేష్ రెడ్డి గారిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించినట్లయితే పట్టభద్రుల సమస్యలతో పాటు ప్రజా సమస్యలను పరిష్కార మార్గం కొరకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పూజారి విజయ ఆధ్వర్యంలో కార్పొరేటర్ మరుపల్ల రవి డివిజన్లోని ఓటు హక్కు కలిగిన వారి ఇళ్లలోకి వెళ్లి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓట్లు వేయాలని పట్టభద్రులను కోరినారు పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డికి ఎటువంటి మచ్చలేని వ్యక్తి సేవా భావం నిస్వార్థపరులైన వ్యక్తిని గెలిపించుకోవాలని ఆయన కోరినారు. డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్ వనం కుమార్ కోరే కృష్ణ అంకం దేవానంద్ మరుపల్ల గౌతం కళ్యాణపు వెంకటేశ్వర్లు గజ్జి సాంబయ్య సాదుల రంజిత్ శెట్టి మోహన్ చీర రమేష్ ఎండి ఫరీద్ మరుపల్ల దీక్షిత్ గుడిమల్ల కల్పన పుట్ట బత్తుల స్రవంతి సుమలత నామాల రాజులు పాల్గొన్నారు. 40 డివిజన్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ఇన్చార్జి కరీంనగర్ జిల్లా బీర్ ఎస్ పార్టీ నాయకులు కేతి చంద్రశేఖర్ ప్రచారాన్ని పర్యవేక్షించారు.

## మద్యం దుకాణాలు మూడు రోజులు

### బెల్ట్ షాపులపై కఠిన చర్యలు



**కారేపల్లి, మే 25 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలం కేంద్రంలోని వైన్ షాపులు మూడు రోజులపాటు మూసి వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై తెలిపారు. మే 27వ తేదీన జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా వైన్ షాపులు శనివారం నుండి సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. బహిరంగంగా, బెల్ట్ షాపులలో మద్యం విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ హెచ్చరించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న వైన్ షాపులకు సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతుల మేరకే నిర్మాణాలు చేపట్టాలి

### మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్

### నాలుగవ రోజు కొనసాగిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



**మణికొండ, మే 25 (నిఘా న్యూస్):** గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. నాలుగవ రోజు కూల్చివేతల పర్వం కొనసాగింది. మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రాఘవేంద్ర కాలనీ పుప్పాల్ గూడ గ్రామంలో అక్రమ నిర్మాణాలను గుర్తించి హెచ్ఎండిఏ ఎన్ఫోర్స్మెంట్ స్థానిక పోలీసు సహకారంతో మణికొండ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టరాదని అన్నారు. అలా నిబంధనలు తుంగలో తొక్కి అక్రమాలకు తెరలిపితే సహించేది లేదన్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చడం తప్పదని హెచ్చరించారు.కావున నిర్మాణాదారులు అనుమతుల ప్రకారమే నిర్మించాలని సూచించారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### నలుగురు స్మగ్లర్ల అరెస్టు



**తిరుపతి, మే 25 (నిఘా న్యూస్):** పెంచలకోన సమీపంలోని రాపూరు వద్ద 16ఎర్రచందనం దుంగలతో పాటు ఒక టెంపోట్రావెలర్, మరో కారును టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో ఆర్ఐ (రిజర్వు) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కేఎస్కే లింగాధర్, కే.సురేష్ బాబు టీమ్ లు శుక్రవారం సాయంత్రం తిరుపతి నుంచి రాపూరు వరకు లోడింగ్, డంపింగ్ పాయింట్లను తనిఖీ చేస్తూ వెళ్లారు. రాపూరు నుంచి ఎగువపల్లి అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున రెండు వాహనాలు అనుమానాస్పదంగా కనిపించడంతో అక్కడకు చేరుకున్నారు. వాహనాల్లో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తుండంతో వారిని చుట్టు ముట్టారు. కొందరు పారిపోగా నలుగురిని పట్టుగోగలిగారు. వారిని తమిళనాడు తిరువన్నామలైకు చెందిన అన్బళగన్ (41), చిత్తూరు టౌన్ కు చెందిన అసిఫ్ బాషా (21),ముత్తు (33), సెల్వం (30)లుగా గుర్తించారు.వీరి నుంచి 16 ఎర్రచందనం దుంగలు, ఒక టెంపో ట్రావెలర్, కారు,మూడు ఫాస్టాగ్ లు,3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.వీరిపై తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు.ఎస్ఐ సీహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. వీటి విలువ రూ.40లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందికి రివార్డులు కోసం సిఫారసు చేశారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు

### మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్



**తల్లాడ, మే 25 (నిఘా న్యూస్):** గంగాదేవి పాడు సొసైటీ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఖరీఫ్ పంట కాలం సన్నద్ధమైనందున శనివారం పచ్చి రొట్ట విత్తనాలను తల్లాడ మండల పరిధిలోని గంగాదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ నందు వానాకాలం 2024 కు సంబంధించిన రాయితీ మీద పచ్చిరొట్ట విత్తనాల పంపిణి కార్యక్రమంలో తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ పాల్గొని రైతులకు రాయితీ పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ మాట్లాడుతూ మండలానికి కావలసిన పచ్చిరొట్ట ఎరువులు ప్రస్తుతం జీలుగులు 1400 ధర ఉన్నదని రైతులు పచ్చిరొట్ట ఎరువులు కొనుగోలు చేయడానికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి వచ్చినప్పుడు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. త్రివేణి డి.నాగేశ్వరావు, ఎస్.కె.నాగుల మేరా, ఎం.నాగేశ్వరావు, సొసైటీ సీఈవో ఎస్.రాకేష్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్

- హామీలు అమలు చేయలేదని బిఆర్ఎస్ ను పక్కన పెట్టారు
- కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు



**మధిర, మే 25 (నిఘా న్యూస్):** పది ఏండ్లుగా పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు.శనివారం ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.తద్వారా మాట్లాడుతూ,శుక్రవారం బోనకల్లులోని బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల మోసం చేసిందన్న వాక్యాలను తీవ్రంగా ఖండించారు. దనికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పగిస్తే ఖజానా అంతా ఖాళీ చేశారని విమర్శించారు.ఆర్థిక భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని అమలు చేయడం ప్రారబించిందని అందులో భాగంగా ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఆరోగ్య శ్రీ కింద పది లక్షల వరకు ఉచిత వైద్యం,4.5 లక్షల గృహ నిర్మాణాలు మంజూరు వంటివి విజయవంతంగా అమలు చేసిందన్నారు.ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ అమలు చేసి తీరుతుందన్నారు.బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను నిరుద్యోగ భృతి పేరుతో పదేళ్లు మోసం చేసిందన్నారు.జర్నలిస్టులు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన ఏ హామీ అమలు చేయలేదనే బిఆర్ఎస్ ను ప్రజలు పక్కన పెట్టారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అన్ని ప్రక్షాళన చేసుకుంటూ వస్తుందని అవినీతి అక్రమాలకు తావు లేకుండ ప్రజాపాలన అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు.

# కాసుల వర్షం కురిపిస్తున్న ప్రెస్ మీట్ లు

### పీతల మూర్తి యాదవ్ వైఖరితో విస్తు పోతున్న జనం



**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** మీడియా ప్రతినిధులు నేను చెప్పిందే రాసుకోవాలి అన్న చందంగా పీతల మూర్తి యాదవ్ హుకుం చలాయిస్తున్నారు. తన వార్డులోని సమస్యలను వదిలేసి విశాఖ ఎంపీ భూములు కబ్జా చేశారని, అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, మంత్రులు అది చేస్తున్నారని ఇది చేస్తున్నారని నిత్యం కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రెస్ మీట్ లు పెట్టి ఊదరగొట్టడం, వాటిపై మీడియా ప్రతినిధులు అతనిని ప్రశ్నించకుండా పతాక శీర్షికలో ప్రచురించడం, చానల్స్ లో ప్రసారం చేయడం పరిపాటిగా మారింది. మీడియానే ఆధారంగా చేసుకుని ఇప్పటికే మూర్తి యాదవ్ వెల్ సెటిల్ అయిపోయారని ఆయన సన్నిహితులు విమర్శలు వినిపిస్తున్న మాట తెలిసిందే. ఈ నేపథ్యంలో అతనిపై పలు ఆరోపణలు విమర్శలు వెలుగులోకి వచ్చిన విషయం విధితమే. అయితే అతని వ్యవహారాలు బయట పెట్టినందుకు విశాఖ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి దేవర శంకర్ పై మూర్తి యాదవ్ అనుచరులు దాడి చేయడం కలకలం సృష్టిస్తున్న తరుణంలో, ఎప్పటిలాగే మూర్తి యాదవ్ శనివారం ఉదయం సి ఎస్ జవహర్ రెడ్డి కుమారుడు ఉత్తరాంధ్రలో భూములు కబ్జా చేశారని పౌర గ్రంథాలయంలో శనివారం ప్రెస్ మీట్ పెట్టారు. ఎప్పటిలాగే పెద్దగా అరుస్తూ ప్రెస్ మీట్ ప్రారంభించగా విలేకరులు అతన్ని అడ్డుకొని, ఎంవీపీ స్టేషన్ లో నమోదు అయిన కేసు మీద ప్రశ్నల వర్షం కురిపించారు. ఇతరుల అవినీతి కబ్జాపై మీరు మాట్లాడుతుంటారని, మీ మీద మాట్లాడితే దాడులు చేయిస్తారా అంటూ విలేకరులు అతనిని నిలదీశారు. ఒక్కసారిగా మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో అవాక్కైన మూర్తి యాదవ్ సమాధానాలు చెప్పకుండా కూర్చున్న వ్యక్తి లేచిపోయి అర్ధాంతరంగా ప్రెస్ మీట్ ముగించి అక్కడి నుండి పారి పోయారు. అనంతరం ఎప్పటిలాగే తాను చాలా నిజాయితీపరుడునని శ్రీరంగనీతులు చెబుతూ, సి ఎస్ జవహర్ రెడ్డి కుమారుడు ఉత్తరాంధ్రలో 800 ఎకరాల భూములను కబ్జా చేస్తున్నాడని ప్రెస్ మీట్ లో మాట్లాడాల్సిన వివరాలను మూర్తి యాదవ్ వాట్సాప్ లలో విడుదల చేశారు. గతంలో కూడా పోర్ట్ స్టేడియం వెనుక దేవస్థానం పోర్టు భూములను కాశీ విశ్వనాథ్ కబ్జా చేసి భారీ వెంచర్ వేశారని ప్రెస్ మీట్ పెట్టి మూర్తి యాదవ్ గగ్గోలు పెట్టిన విషయం తెలిసిందే. తర్వాత కాశీ విశ్వనాథ్ ఆయనని ప్రసన్నం చేసుకోవడంతో ఇక మరల మూర్తి దానిపై ప్రెస్ మీట్ పెట్టలేదు. ఇప్పుడు సిఎస్ జవహర్ రెడ్డి అతనిని ప్రసన్నం చేసుకోవడానికే ప్రెస్ మీట్ పెట్టారని, ఈయన బాగోతం తెలిసిన విలేకరులు బహిరంగంగానే అంటున్నారు.

# రంగసాయిపేట నుండి.. అయోధ్యకు రాముని పాదుకలు





**వరంగల్, మే 25 (నిఘా న్యూస్):** రంగశాయిపేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీ ఆంజనేయ స్వామి మాల ధారణ చేసిన హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి హంస వాహన సేవకు (పల్లకి సేవ) మరియు రంగశాయిపేట గ్రామ ప్రజలకు దర్శణార్థం అయోధ్య శ్రీ బాల రాముల వారి పంచలోహ పాదుకలను సమకూర్చిన సికింద్రాబాద్ వాస్తవ్యులైన పిట్టంపల్లి రామలింగాచారికి, హనుమాన్ స్వాములు బాల రామచంద్ర స్వామివారి పంచలోహ పాదుకలను శనివారం వరంగల్ లోని 42వ డివిజన్ రంగసాయిపేట ప్రాంతం నుండి హనుమాన్ స్వాములు శ్రీరాముని పాదుకలు పూలాభిషేకం చేసి నెత్తిపై ధరించి హైదరాబాద్ బయలుదేరి గురు స్వామికి అప్పగించారు. అలాగే, అడిగిన వెంటనే పాదుకలు ఇవ్వడానికి అంగీకరించి, గ్రామ ప్రజలకు స్వామి వారి పాదుకల దర్శణ భాగ్య సువర్ణ అవకాశాన్ని కల్పించిన పిట్టంపల్లి రామలింగాచారిని హనుమాన్ స్వాములు శాలువతో సన్మానించారు. నిష్టతో, భక్తిభావంతో రంగశాయిపేట గ్రామంలో పల్లకి సేవతో ఆధ్యాత్మికతను పెంపొందించేలా చేయడం హర్షించదగిన విషయమని, హనుమాన్ భక్త మండలిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బోలు గొడ్డు సారయ్య వనమాముల కృష్ణమాచార్యులు వి ప్రవీణ్ కుమార్ గురు స్వాములు లక్కాకుల రాహుల్ పసుపత్రి శ్రీకాంత్ ఆవునూరు శ్రీకాంత్ అంకం సురేష్ కంచె నాగరాజు హనుమాన్ దీక్ష స్వీకరించిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఆపరేషన్ కంబోడియా సక్సెస్

### 48 గంటల్లోనే ఇంటికి చేరిన బాధితులు



**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** విశాఖపట్నంలో అయ్యనార్ ఆపరేషన్ సక్సెస్.. 48 గంటల్లోనే ఇంటికి చేరారు బాధితులు. కాంబోడియాలో చిక్కుకున్న విశాఖ బాధితులకు సీపీ రవిశంకర్ అయ్యనార్ బాసటగా నిలిచారు. సైబర్ క్రైమ్ గ్యాంగ్ చేతిలో చిత్రహింసలకు గురైన వారిని విశాఖకు రప్పించి శభాష్ అనిపించుకున్నారు. ఇంతకీ కంబోడియాలో విశాఖ వాసులు ఎందుకు చిక్కుకున్నారు. వారిని రప్పించేందుకు అయ్యనార్ చేసిన ఆపరేషన్ ఏంటి, సైబర్ క్రైమ్ కేటుగాళ్లు రోజుకో రూటులో నేరాలు చేస్తూ రెచ్చిపోతూనే ఉన్నారు. రూట్ చేంజ్ అంటూ ఇప్పుడు కొత్త పంథా ఎంచుకున్నారు. ఉద్యోగాల పేరుతో భారతీయులను వాళ్ల దేశాలకు తీసుకెళ్లి మన కంటిని మన వేళ్లతోనే పొడిచే ప్రయత్నం చేస్తున్నారు. అవును.. సరిగ్గా ఇలాంటి కేసే విశాఖలో వెలుగులోకి వచ్చింది. కాంబోడియాలో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు చేశారు విశాఖ పోలీసులు. ఒక వ్యక్తి ఫిర్యాదుతో కంబోడియా గ్యాంగ్ డొంకనే పెకిలించారు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్. ఈ కేసులో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్ బాగోతాన్ని గుర్తించడమే కాదు.. మానవ అక్రమ రవాణా కోణాన్ని వెలికి తీశారు. ఈ కేసులో ఇప్పటికే విశాఖకు చెందిన ముగ్గురు ఏజెంట్లను పోలీసులు అరెస్టు చేశారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా వివరాలు, వారి మోసాలపై సిపి రవిశంకర్ అయ్యానార్ దృష్టి సారించారు. కొందరు విశాఖ ఏజెంట్లు.. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో 150 మంది నిరుద్యోగులను పంపడంతో కాంబోడియా గ్యాంగ్ నిర్బంధించినట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లిన తర్వాత భారతీయుల వీసాలు చించివేయడంతో ఆ కేటుగాళ్ల ఉచ్చులో పడుతున్నారని.. ఇలా దేశవ్యాప్తంగా కంబోడియా గ్యాంగ్ చేతిలో సుమారు 5వేల మంది చిక్కుకున్నట్లు దర్యాప్తులో తేలడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వివిధ రాష్ట్రాల వారిని తీసుకెళ్లి నిర్బంధించినట్లు వెల్లడైంది. అంతేకాదు మనవాళ్లకు పలు రకాల స్కామ్‌ల్లో ట్రైనింగ్ ఇచ్చి మనదేశంపైనే సైబర్ ఎటాక్ చేయిస్తుండడం సంచలనంగా మారింది. ఇక.. కంబోడియా గ్యాంగ్ మన వాళ్లను అక్కడికి ఎలా తీసుకెళ్తున్నారు?.. మనవాళ్లతో సైబర్ నేరాలు ఎలా చేయిస్తున్నారు? ఆ గ్యాంగ్ గుట్టు ఎలా రట్టు చేశారు?.. అనే కీలక విషయాలను వెల్లడించారు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో విశాఖ ఏజెంట్లు నిరుద్యోగులను కంబోడియా ఏజెంట్లకు అమ్మేస్తున్నారన్నారు. ఇలా చేయడం ద్వారా విశాఖ ఏజెంట్లకు కంబోడియా గ్యాంగ్ ఒక్కొక్కరికి 50వేలు చొప్పున ఇస్తున్నారని తెలిపారు. మొత్తంగా కంబోడియా కేటుగాళ్ల కేసులో విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ ఆపరేషన్ సూపర్ సక్సెస్ అయింది. కంబోడియాలోని ఇండియన్ ఎంబసీ సహకారంతోనే 48 గంటల్లో బాధితులను తీసుకొచ్చి శభాష్ అనిపించుకున్నారు. ఇక.. దేశ వ్యాప్తంగా జరిగిన సైబర్ స్కామ్‌కు సంబంధించి డొంక కదిలించేందుకు సిద్ధమవుతున్నారు విశాఖ పోలీసులు.

# తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపు మహాసభ మద్దతు



**హైదరాబాద్, మే 25 (నిఘా న్యూస్):** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ప్రతినిధులు మునుగోడులో కలిసి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండూరు వినోద్ కుమార్, కార్యదర్శి కొంతం సురేష్ బాబు, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, గడేకర్ల (గద్వాల్) సత్యనారాయణ, మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి విభాగపు ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెల సుభాష్ లు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యల పట్ల అప్పటి ప్రభుత్వానికి గల నిర్లక్ష్య వైఖరిని దుయ్యబట్టినందున తీన్మార్ మల్లన్న పై కక్షఘాని అప్పటి ముఖ్యమంత్రి 56 అక్రమ కేసులను బనాయించి కొన్ని నెలల పాటు జైలు పాలు చేసిందన్నారు. జైలుకెళ్లిన తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి తలవంచక ధైర్యంతో అక్రమ కేసులను ఎదుర్కొన్న ధైర్యశాలి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీడిత, తాడిత, కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి వర్గాల వాణిని విధాన సభలో వినిపించడానికి తీన్మార్ మల్లన్నకు మద్దతు పలికి గెలిపించాలని వారు కోరారు.



రామడుగు మండలం వెదిర గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బందెల శ్రీనివాస్ (45) ఇటీవల గుండెపోటుతో మరణించగా, 1994-95 పదవతరగతి మిత్రబృందం 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అతని కుటుంబానికి అందజేశారు.

-రామడుగు, మే 25 (నిఘా న్యూస్):

## తులసి మరణం... అంగన్వాడీలకు తీరని లోటు



**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు వై. తులసి మరణం అకాల మరణం ఉద్యోగులకు తీరని లోటని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ తెలిపారు. కార్మిక వర్గ సమస్యలకు అండగా అంగన్వాడీ యూనియన్ ముందుండి నడిపించిన ఘనత తులసీదని కొనియాడారు. డాబా గార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వై. తులసి సంస్మరణ సభ నిర్వహించారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి




**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ఉక్కునగరంలో నివాసం ఉంటున్న కార్మికులపై పెంచిన విద్యుత్ ఛార్జీల సర్క్యులర్ ను తక్షణం ఉప సంహరించుకోవాలని గాజువాక 78 వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన పరిపాలన భవనం ఎదుట అక్రమంగా పెంచిన కరెంటు చార్జీల అమలును నిలుపుదల చేయాలని సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని ప్రధాన డిమాండ్లతో కార్మికులంతా ధర్నా నిర్వహించారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



కారేపల్లి, మే 25 (నిఘా న్యూస్): కారేపల్లి మండలంలోని ఎరువులు దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయ నిర్మల తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో బిల్లు, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రైతులకు బిల్లులు ఇచ్చేటప్పుడు రైతు సంతకాలు తీసుకోవాలని, పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారి దుకాణాలలో ఎరువుల అమ్మకాలను నిలుపుదల ఉత్తర్వులు జారీ చేస్తానని హెచ్చరించారు. విత్తన డీలర్లను నాణ్యమైన విత్తనాలు అమ్మాలని లైసెన్స్ కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మాలని బిజి 3 విత్తనాలు నిషేధం ఉన్నందున అటువంటి పత్తి విత్తనాలు అమ్మితే చట్టమైన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## బుగ్గ బీరప్పకు సాక్షర భారత్ నివాళులు



**వలిగొండ, మే 25 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్ బుగ్గ బీరప్ప మరణించడంతో పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. అతని భార్యకు కుమారునికి ఎల్లప్పుడూ మేము అండగా ఉంటాం అని దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ కొమిరే బాలేశ్వర్ గ్రామ కోఆర్డినేటర్లు నీలం నరేందర్,మస్కు నరసింహా, గంగాధరి రామ్మూర్తి,బందెల రాజు,ఎలగందుల సుదర్శన్,పోలేపల్లి బాల నరసింహ, బట్టు స్వామి చైతన్య, రజిత, స్వప్న మాధవి, సునీత, దీప తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో...
# కానరాని ఫుడ్ ఇన్స్పెక్టర్ జాడ

- మళ్లీ మళ్లీ మరుగుతున్న నూనెలు.. రోగాల బారిన పడుతున్న బాధితులు
- ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న హెూటల్లు
- అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించాలని డిమాండ్




**నందిగామ, మే 25 (నిఘా న్యూస్):** నూనెను మళ్ళీ మళ్ళీ మరిగించొద్దు..తద్వారా కొలెస్ట్రాల్,గుండెకు ముప్పు అని ఒకవైపు వైద్యులు చెబుతున్న గానీ కొందరు ఎందుకో పట్టి పట్టినట్టు వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా ఉంటున్నారు టిఫిన్ సెంటర్స్, పాస్ట్ ఫుడ్ కేంద్రాలు.సాధారణంగా మిగిలిన నూనెను మళ్లీ మళ్లీ మరిగించి నూనె వంటకు వాడుతుంటారు.ఇలా చేయడం ఆరోగ్యానికి ఎంతో హానికరం అని తెలిసిన గాని ఎవరు చూస్తారులే,ఏం అడుగుతారులే అని ఒక నమ్మకమో గానీ హెూటల్స్ టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ వాళ్ళు ఇస్టారీతిగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను దోచేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నందిగామ మండలం చేగుర్ గ్రామం విలేజ్ పెట్రోల్ పంపు పక్కన ఉన్న టిఫిన్ సెంటర్ లో రోజు జరుగుతున్న తంతు. నూనెను మళ్ళీ మళ్ళీ మరిగిస్తూ మరి దీనిపై స్థానిక అధికారులు గానీ ఫుడ్ ఇన్స్పెక్టర్ గానీ స్పందించకపోవడం చూస్తే సిగ్గు చేటని హెూటల్ కు వచ్చిపోయే వారు, స్థానిక ప్రజలు మండి పడుతున్నారు ఫుడ్ ఇన్స్పెక్టర్ గారూ... జర షాద్ నగర్ హెూటళ్ళను చూడండి

గత సంవత్సరం నుండి నియోజకవర్గం వ్యాప్తంగా పలు హెూటళ్ళు,టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలలో ఇంత జరుగుతున్న గానీ నేటికి ఆహార భద్రత అధికారి మాత్రం తనిఖీ చేసినట్లు ఎక్కడ కనబడలేదు,వినబడను లేదు.ఇదే సందట్లో సడెమియా అన్నట్లుగా తనిఖీలు లేవు, ఎవరు అడగటం లేదు, పట్టించుకోవడం లేదనే సాకుతో ఇస్తారాజ్యంగా నాసిరకం వంటలు, పాడైనా ఆహారం అమ్ముతూ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. అసలు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నాడా లేడా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి నియోజకవర్గం ప్రజలకు, మరి ఇప్పటికైనా స్థానిక అధికారులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ స్పందించి ఇలాంటి హెూటల్లపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఓటమికి..
# బలిపశువు కానున్న ఖర్గే

- తరవాత ఇవిఎంలు ట్యాంపర్ అంటూ ఏడుస్తారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, విపక్షాలపై మోదీ విమర్శలు



**పట్నా, మే 25(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం'విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుం దని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకు వచ్చింది.త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్,పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసం గించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకు నేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోం దని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడు తుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్‌ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో తిరుగుతూ రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోందని లాలూ గుర్తును పోలుస్తూ ఎద్దేవా చేశారు. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి.. కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్‌సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందినవారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారని విమర్శించారు.

# అంపైర్, స్కోరర్ల వేతనాల పెంపు

### ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్ రెడ్డి



**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** విధి నిర్వహణలో అంకిత భావం, కృషి, నైపుణ్యాన్ని గుర్తించి అంపైర్, స్కోరర్లతో పాటు ఇతర మ్యాచ్ అఫిషియల్స్‌కు వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు. పెంచిన వేతనాలు ఈ నెల 25వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయన్నారు. వేతనాల పెంపువల్ల మ్యాచ్ అధికారుల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడమే కాకుండా మెరుగైన క్రీడా ఈవెంట్‌ల నిర్వహణకు దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగేళ్ల తర్వాత వారికి వేతనాలు పెంచుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయం తీసుకోవడంతో మ్యాచ్ అఫిషియల్స్ అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్ చంద్రారెడ్డి, ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా, జోనల్ స్థాయి అంపైర్లకు రోజుకు రూ. 1,500 నుంచి రూ. 2,500, స్కోరర్లకు రూ. 800 నుంచి రూ. 1,500లకు వేతనం పెంచారు. టోర్నమెంట్ ఆర్గనైజ్ చేస్తే అంపైర్లకు రూ. 2 వేల నుంచి రూ. 3 వేలు, స్కోరర్లకు రూ. వెయ్యి నుంచి రెండు వేలు, అదేవిధంగా డైలీ అలవెన్స్ కూడా పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి తెలిపారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన జాగీర్ మేయర్ లతా గౌడ్



**రాజేంద్రనగర్, మే 25(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్‌గా ఏకవగ్రీవంగా ఎన్నికై మద్దేల లతాప్రేమ్ గౌడ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర పాడిపరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి తో కలసి మేయర్ లతా గౌడ్ మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రాష్ట్ర ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి లను వేరువేరుగా కలసి పూల బోకెలను అందజేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమములో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేతలు సంగారెడ్డి నాగుల నరేందర్ చిన్నా టింకు తదితరులు ఉన్నారు.

# మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు న్యాయం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన
- భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, మే 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు రాష్ట్రంలో ఉన్న మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత తక్కువగా ఉందని మాదిగల ప్రతినిధులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని భువనగిరి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాదిగలను గుర్తించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు ప్రాధాన్యత పెరుగుతుందని భావించామని కానీ ఆ దిశగా పదవులు కేటాయించడంలో మాదిగలకు మాదిగలో ఉన్న పెద్ద కులాల వారే అణగ దొక్కు తున్నారని ఫిర్యాదు చేశారు. రాజకీయంగా న్యాయం జరుగుతలేదన్నారు.ఇకనైనా మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నేతలకు నామినేటెడ్ తో పాటు రాజకీయంగా వారికి సరైన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ రానున్న నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు కీలకమైన పదవులు ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భువనగిరిలో ఇటీవల జరిగిన పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుపై ఆరా తీశారు. భువనగిరిలో ఎలాంటి అభివృద్ధి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి పరిష్కారించుకోవాలని, భువనగిరి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు మాజీ బర్రె జహంగీర్ తెలిపారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి, మే 25 (నిఘా న్యూస్):** ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పురోగతిని ఆన్లైన్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్లు, ఆర్డీవో లాగిన్ కు వచ్చిన ధరణి దరఖాస్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు. ఆర్డీవో పద్మావతి, కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.




# విశాఖలో ఫెమిరైడ్ యాప్

### మహిళల కోసం మహిళలే డ్రైవర్లుగా సేవలు

**విశాఖపట్నం, మే 25 (నిఘా న్యూస్):** విశాఖ నగరంలోని మహిళలకు పూర్తి రక్షణ, భద్రత కల్పిస్తూ నూతనంగా ఓలా, ఉబర్ తరహాలోనే ఫేమిరైడ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు రాధిక బెహరా తెలిపారు.శనివారం నగరంలో గల సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాఫిడో,ఓలా,ఉబర్ సంస్థలు పురుషులు, మహిళలకు కూడా యాప్‌లో వివరాలు అందిస్తే నచ్చిన వాహనాలను పంపుతున్నారని, ఫేమిరైడ్ యాప్ మాత్రం కేవలం మహిళలకు ప్రత్యేకంగా వాహనాల డ్రైవర్లు కూడా మహిళలే ఉంటారన్నారు. కేవలం పలువురి మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనుండటంతో పాటు, ప్రత్యేకంగా విద్యార్థునిలు, గృహిణులు, ఉద్యోగులు, వాహనాలు లేని వారికి సైతం పూర్తి స్థాయి భద్రతను కల్పిస్తూ వాహన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.ప్రస్తుతం విశాఖ నగర పరిధిలోనే ఈ ఫెమిరైడ్ యాప్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# భర్త వేధింపులతో
# వివాహిత ఆత్మహత్య



**అబ్దుల్లాపూర్ మెట్, మే 25 (నిఘా న్యూస్):** భర్త వేధింపులు భరించలేక వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామానికి చెందిన నార్లకొండ పారిజాత (32), అమ్మ వాళ్ళ ఊరు ఇబ్రహీంపట్నం మండలం మన్నెగడ గ్రామం . పారిజాతకు సుమారు 14 సంవత్సరాల క్రితం 2010 ఏప్రిల్‌లో అనాజ్ పూర్ గ్రామానికి చెందిన నార్లకొండ మహేందర్ అనే వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు సాయిరాం, విష్ణు సంతానం. వివాహం తరువాత రెండు సంవత్సరాలు మంచిగా ఉన్న మహేందర్ బాగా తాగి వచ్చి భార్య పారిజాతను రోజు తిట్టడం కొట్టడం శారీరకంగా మానసికంగా వేధిస్తూ ఉండేవాడు. పారిజాత వాళ్ళ అమ్మ , నాన్న బంధువులు సర్ది చెప్పినా కూడా అతని ప్రవర్తనలో మార్పు రాలేదని ప్రతి చిన్న విషయానికి గొడవపడి కొట్టడం, తిట్టడం చేస్తూ బంధువుల ఇంటికి వెళ్లకుండా వేధించేవాడు. పది రోజుల క్రితం తన భార్య పారిజాతను వేధించగా సర్ది చెప్పారు. తిరిగి శుక్రవారం 24న రాత్రి సుమారు 8 గంటలకు మహేందర్ వాళ్ళ అన్న జంగయ్య పారిజాత వాళ్ళ అన్నయ్య సురేష్ కు ఫోన్ చేసి మీ చెల్లె పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉంది హాస్పిటల్ కు తీసుకు వెళ్తున్నామని చెప్పగా వెంటనే పారిజాత వాళ్ళ కుటుంబ సభ్యులు, బంధువులు వనస్థలిపురంలో ఉన్న ఏరియా హాస్పిటల్ కి వెళ్లి చూడగా పారిజాత చనిపోయి ఉంది. పారిజాత నోటి నుండి ముక్కు నుండి నురగ కారుతూ ముఖం, కడుపు ఉబ్బి ఉన్నదని కేవలం భర్త పెట్టే వేధింపులు భరించలేకనే పారిజాత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి అన్న గునుకుల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్యే హామీతో... పోడు సాగుకు
# వారం రోజుల విరమణ

### పోడు సాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి : సిపిఎం



**కారేపల్లి, మే 25 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే హామీతో పోడు సాగుకు తాత్కాలిక బ్రేక్ ప్లాంటేషన్ పోడుకు శాశ్వత పరిష్కారం చూపాలి– సాగుదారులు కారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలో ఊట్కూర్ ఫారెస్టు బీట్ పరిధిలోని పోడు ప్లాంటేషన్‌లో సాగుకు పోడు దారులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీతో తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. పోడు సాగుదారులకు ప్రత్యామ్నాయ పోడు హామీతో పారెస్టు అధికారులు 2020 సంవత్సరంలో వేసిన ప్లాంటేషన్ వివాదం రగులుతునే ఉంది. లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ పోడు చూపక పోవటంతో తమ పోడు తమకే కావాలంటూ పోడుదారులు ప్లాంటేషన్‌ను ధ్వంసం చేయటంతో పాటు దానిలో సాగుకు చేస్తున్నారు. వీరికి సీపీఎం, గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు పలికి దశాల వారిగా అందోళన చేశారు. పోడుకు గత ప్రజాప్రతినిధులు పరిష్కారం చూపటంలో అలసత్వం ప్రదర్శించారు. ఫారెస్టు అధికారులు ఇదే అదువుగా పోడుదారులు, నాయకులపై కేసులు పెట్టి బెదింపులకు పాల్పడ్డారు. పోడుపోతే తమ జీవనం పోతుందంటూ కేసులకు నెరవక పోడుదారులు ప్లాంటేషన్ పోడులోనే ఉంటూ సాగు చేస్తున్నారు. ప్లాంటేషన్ పోడు సాగు విషయమై శాంతి భద్రతల సమస్య ఉత్పన్న అవుతుందటంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్పందించారు. ఎన్నికల కోడ్ ముగిసే వరుక పోడాదారులు ఒపిక పట్టాలని, ప్లాంటేషన్ లో సాగు చేయకుండా విరమణ ఇవ్వాలని చర్చల అనంతరం పోడుపై నిర్ణయం తీసుకుందాని పోడుదారులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సోసైటీ మాజీ ఛైర్మన్ ఈసాల నాగేశ్వరారవు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్‌లు పోడుదారులతో చర్చించి వారిని ఒప్పించారు. దీంతో పోడు ప్లాంటేషన్‌లో సాగుకు వారం రోజులు విరమణ ఇస్తున్నట్లు పోడుదారులు తెలిపారు.

#### ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపాలి : సీపీఎం

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో ప్లాంటేషన్ పోడు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావులు కోరారు. వారు విలేకరులతో మాట్లాడుతూ పంటల రక్షణకు పోడులో బోర్లు వేయటానికి ఎమ్మెల్యే చూపిన చోరవను వారు ప్రశంసించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పోడు దారుల గోడును ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఫారెస్టు ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. పోడుదారులపై పెట్టిన అక్రమ కేసులు అధికారులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



ఐపీఎల్-2024 చివరి దశకు చేరుకుంది. నేడు చెన్నై వేదికగా కోల్‌కతా, హైదరాబాద్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఇరు జట్ల ఆటగాళ్లు ఐపీఎల్ ట్రోఫీ తో శనివారం చెన్నై బీచ్‌లో కూర్చొని ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. దీనికి సంబంధించిన పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరి నేటి ఈ తుది పోరులో ఏ జట్టు విజయకేతనం ఎగరేస్తుందో చూడాలి.

- చెన్నై మే 25 (నిఘా న్యూస్):

# దుర్గమ్మ దేవతకు ఎమ్మెల్యే పూజలు



**వలిగొండ, మే 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా ముఖ్య అతిథిగా భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి దుర్గామాతను దర్శించుకున్నారు. గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. చెన్నకేశవ స్వామిని దర్శించుకున్నారు అనంతరం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com